# నాలాల విస్తరణకు రాజకీయ గ్రహణం.?

## భారీ లక్ష్యాన్ని నీరుగారుస్తున్న స్వార్థం



2వ పేజీలో...

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి21: రాజధానికి పెనుముప్పుగా పరిణమించిన నాలాల విస్తరణకు కొంతమంది ప్రజాప్రతినిధులే అడ్డంకిగా తయారయ్యారన్న ఆరోపణలు ఉన్నాయి. పెద్ద నాలాలను విస్తరించడం వల్ల నగరంలో ఎంత వర్షం పడినా ఒక్క ప్రాంతానికీ ముంపు ముప్పు లేకుండా చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. ఇటీవల హైడ్రా చర్యలను ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యతిరేకించిన విషయం తెలిసిందే. దీనికి అనుగుణంగా సర్వే పూర్తయినా ఇంతవరకు విస్తరణ పనులు మొదలు కాలేదు. ఆక్రమణలతో ప్రవాహ సామర్థ్యం తగ్గి వర్షాకాలంలో ఆ నీరంతా కాలనీలను ముంచెత్తుతోంది.



2వ పేజీలో...

# స్మార్ట్ మీటర్ల ముప్పు పొంచే ఉంది.!

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి21: ఒక్కోసారి విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గుల వల్ల గృహోపకరణాలు పాడైపోతున్నాయి. అనధికార విద్యుత్ కోతలపై వినియోగదారులు విద్యుత్ కార్యాలయాలకు, ఫీజ్ కాల్ ఆఫీసుకు ఫోన్‌చేసినా సరైన సమాధానం రావడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోజూ 2 నుంచి 3 గంటలపాటు విద్యుత్ కోతలు విధిస్తున్నారు.పగలు, రాత్రి అనే తేడా లేకుండా అనధికార విద్యుత్ కోతను విధిస్తున్నారు. పగటిపూట నాలుగైదు దఫాలే కాకుండా రాత్రి కూడా గంటలపాటు విద్యుత్ కోత ఉంటోందని ప్రజలు వాపోతున్నారు. పేదలకు విద్యుత్ సబ్సిడీ ఎత్తివేయాలనే దుర్మార్గపు కుట్ర ఇందులో దాగి వుందని లెఫ్ట్ పార్టీలు ఆరోపిస్తున్నాయి.





# ఎవరి పాలన ఏందో తేలుద్దాం

2వ పేజీలో...

- కెసిఆర్, మోడీ, నా పాలనపై చర్చచేద్దాం
- కెసిఆర్, కిషన్ రెడ్డిలకు సిఎం రేవంత్ బహిరంగ సవాల్
- పాలమూరు ప్రాజెక్టులను ఎండబెట్టిన ఘనత కెసిఆర్‌దే
- ఉమ్మడి జిల్లా అభివృద్ధి కోసం ఎన్ని కోట్లయినా ఖర్చు చేస్తా
- మెడికల్ కాలేజీకి చిట్టెం నర్సిరెడ్డి పేరు ఖరారు
- నారాయణపేట జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

నారాయణపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి21 : పదేళ్ల బీఆర్ఎస్ పాలన.. 11 ఏళ్లు మోదీ పాలన.. ఏడాది కాంగ్రెస్ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సిఎం రేంవత్ అన్నారు. కేసీఆర్, కిషన్ రెడ్డి చర్చకు రావాలని అన్నారు. చర్చలో తాను ఓడితే ముక్కు నేలకు రాస్తానని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిలకు ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. ప్రజాపాలన బాగలేదని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయన్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55 వేల ఉద్యగాలు ఇచ్చాం. .21 వేల కోట్ల రైతు రుణాలు మాఫీ చేశామని చెప్పారు. పరిశ్రమలు ,ప్రాజెక్టులు రాకుండా బీఆర్ఎస్,బీజేపీ అడ్డుకుంటుందని మండిపడ్డారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత మక్తల్, నారాయణపేట్ ,కొడంగల్ ప్రాజెక్టులను మొదలు పెట్టానన్నారు. కేసీఆర్ గట్టిగా కొడతానంటున్నావ్.. గట్టిగా కొట్టడానికి అది ఫుల్లా.. ఆఫా.. కొట్టాలనుకుంటే ముందుగా మీ బిడ్డను ,కొడుకును, అల్లుడిని కొట్టు..మమ్మల్ని కొడితే మా కార్యకర్తలు ఊరుకుంటారా? ఇచ్చిన హామీలను ఐదేళ్లలో పూర్తి చేసే బాధ్యత నాదే అని రేవంత్ అన్నారు. గత పాలకులు పాలమూరు జిల్లాను పట్టించుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణపేటలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు.





3వ పేజీలో...

## ఒక్కరోజు కూడా కాలేదు...

# అప్పుడే విమర్శలా

## మాజీ సిఎం అతిశీ వ్యాఖ్యలపై సిఎం రేఖాగుప్తా మండిపాటు

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి21 :భాజపా ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చలేదంటూ ఢిల్లీ మాజీ సీఎం ఆతిశీ చేసిన విమర్శలను కొత్త సీఎం రేఖా గుప్తా తిప్పికొట్టారు. ఒక్కరోజుకే విమర్శలు చేయడం దారుణమని అన్నారు. కాంగ్రెస్ 15 ఏళ్లు, ఆప్ 13 ఏళ్లు ఢిల్లీని పాలించాయి. ఇన్నేళ్లపాటు మీరేం చేశారో చూసుకోకుండా.. అధికారంలోకి వచ్చి ఒక్కరోజు కూడా కానీ మాపై విమర్శలు చేస్తారా.. మొదటిరోజే మేం క్యాబినెట్ సమావేశం జరిపాం. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆయుష్మాన్ భారత్ యోజనను అందుబాటులోకి తీసుకువచ్చాం.



## మరాఠీ సాహిత్య సమ్మేళనంలో

# ఆసక్తికర ఘటన

## పవార్‌కు చేయి అందించి.. మంచినీళ్లు ఇచ్చిన మోడీ

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి21 : దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 98వ అఖిల భారత మరాఠీ సాహిత్య సమ్మేళనంలో ఆసక్తికర ఘటన జరిగింది. విజ్ఞాన్ భవన్ వేదికగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఎన్సీపీ అధినేత శరద్ పవార్ నడుమ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. శరద్ పవార్ కుర్చీలో కూర్చోవడానికి మోదీ సాయం చేయడంతో పాటు, తన చేతితో స్వయంగా గ్లాసులో నీళ్లు నింపి పవార్‌కు అందించారు. దీంతో అక్కడున్న వారంతా చప్పట్లతో హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ పాల్గొన్నారు. మరాఠి భాషకు కొన్ని నెలల క్రితం కేంద్రం శాస్త్రీయ భాష హోదా కల్పించింది. ఈ నేపథ్యంలో దాదాపు 71 ఏళ్ల తర్వాత ఢిల్లీ వేదికగా రెండోసారి ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. తొలిసారి జవహర్‌లాల్ నెహ్రూ ఢిల్లీలో మరాఠా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా శరద్ పవార్.. మోదీని ప్రశంసించారు. కార్యక్రమానికి ఆహ్వానించినప్పుడు వెంటనే కాదనకుండా అంగీకరించారని తెలిపారు. మరాఠీకి ఉన్నత భాష హోదా ఇవ్వడంలో ప్రధాని మోదీ పాత్ర కీలకం అంటూ కొనియాడారు. తన ప్రసంగం ముగించుకుని వచ్చి కుర్చీలో కూర్చొనే క్రమంలో ఈ అరుదైన సన్నివేశం చోటుచేసుకుంది.

# తెలంగాణకు ద్రోహం చేసిందే మీరంతా



- నీళ్లదోపిడీపై కేంద్రాన్ని చంద్రబాబును నిలదీయండి
- కృష్ణాజలాల వివాదంపై బిఆర్ఎస్ నేతల విమర్శలు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 21: నీటి దోపిడీ బీఆర్ఎస్ నేతలపై విమర్శలు చేయడం మానేసి కేంద్రం, చంద్రబాబును ప్రశ్నించాలని కాంగ్రెస్‌పై బిఆర్ఎస్ నేతలు విమర్శలు గుప్పించారు. తెలంగాణకు ఏమైనా ద్రోహం జరిగిందంటే దానికి కాంగ్రెస్ పార్టీ, బీజేపీ,చంద్రబాబు నాయుడు, ఆయన శిష్యుడు రేవంత్ రెడ్డి బాధ్యులని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అవినీతి గురించి ప్రజలే మాట్లాడుకుంటున్నారని చెప్పారు. తెలంగాణ దాచిపెట్టుకున్న కృష్ణా నీళ్లను ఏపీ ఎత్తుకెళ్తున్నా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తున్నది. ఏపీ నీటి దోపిడీతో తెలంగాణలో సాగు, తాగు నీళ్లకు కటకట ఏర్పడే పరిస్థితి ఉందని చెప్పారు. తెలంగాణ కోసమే పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అని చెప్పారు. నీళ్లలో నిప్పులు పుట్టించి ఉద్యమం నడిపిన పార్టీ తమదన్నారు. తెలంగాణపై అన్ని విషయాల్లో పరిశోధించిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు.

2వ పేజీలో...



- తన కుటుంబాన్ని బంగారు మయం చేసుకున్నారు
- మార్పు తెస్తానని హామీలిచ్చిన రేవంత్... అమలులో విఫలం
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపితే విజయమన్న కిషన్ రెడ్డి

## పదేళ్లపాటు తెలంగాణను

# దోచకున్న కెసిఆర్

మెదక్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి21 : ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల విజయం తథ్యమని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. బిజెపి మాత్రమే తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. పదేళ్లపాటు తెలంగాణను కేసీఆర్ కుటుంబమంతా దోచుకుందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ తన కుటుంబాన్ని బంగారు కుటుంబంగా చేసుకున్నారని విమర్శించారు.

2వ పేజీలో...

## మిర్చికి రూ. 11,600 పైగా

# మద్దతు ధర ఇవ్వాలి

- కేంద్ర వ్యవసాయ మంత్రితో మిర్చి సమస్యలు
- ఎగుమతులకు అనుగుణంగా అవకాశాలు
- అంతర్జాతీయంగా మిర్చికి మార్కెట్ కల్పించాలి
- శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో రామ్మోహన్ నాయుడు చర్చలు



2వ పేజీలో...





మొదటిపేజీ తరువాయి...

రాజకీయ ప్రయోజనాలను ఆశించి కొందరు అడ్డు తగలడంతో ముంపు ఇబ్బందులను తెచ్చిపెడుతున్నారు. ఫలితంగా ఆస్తి నష్టంతోపాటు అనేకమంది నిరాశ్రయులుగా మారుతున్నారు. ఈ నేపథ్యంలో నగరంలో నాలాల వ్యవస్థను గాడిలో పెడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. అందుకు అనుగుణంగా నాలాల ఆక్రమణలపై సర్వేకు ఆదేశించారు. నాలాలను చాలా వరకు విస్తరిస్తే భవిష్యత్తులో ముంపు ఇబ్బంది ఉండదన్న భావనలో అధికారులకు తగు సూచనలు చేసి ప్రణాలికలు రూపొందించారు. వచ్చే వర్షాకాలం నాటికైనా కొన్ని నాలాలపై ఆక్రమణలను తొలగించి విస్తరించపోతే మళ్లీ నగరానికి ముంపు ముప్పు తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే నగరంలోని కొంతమంది ప్రజాప్రతినిధులు పది అడుగుల మేర విస్తరిస్తే వేలాది ఆక్రమణలను తొలగించాల్సి వస్తుందని, అదే జరిగితే ఆమక్రణదారుల నుంచి తీవ్రమైన ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని చెబుతున్నారు. ఆక్రమణలు తొలగించకుండా నాలాలు విస్తరించకుండా ప్రస్తుతమున్న నాలాల్లో లోతుగా పూడిక తీస్తే సరిపోతుందని వీరి వాదనగా ఉంది. ఆక్రమణల తొలగింపు మొదలుపెడితే ప్రజల నుంచి పెద్దఎత్తున ఒత్తిడి వచ్చే అవకాశం ఉందని వీరు భయపడుతున్నారు. అందుకే విస్తరణకు మోకాలడ్డుతున్నారు. ప్రజాప్రతినిధులు ఒత్తిడితో నాలాల ఆక్రమణ తొలగింపు విస్తరణ వేగంగా ముందుకు వెళ్లడం లేదు. ఎలాగూ నిధులు సమస్య ఉంది కాబట్టి నాలాల్లో పూడిక తొలగింపుపైనే మహానగరపాలక సంస్థ అధికారులు దృష్టి పెట్టారు. ఈ నాలాలపై దాదాపు 12 వేల వరకు ఆక్రమణలు ఉన్నాయని తేల్చారు. వర్షపు నీరు వెళ్లేందుకు ఉన్న కాలువలన్నీ మురుగు నాలాలుగా మారిపోయాయి. గతంలో వర్షాకాలంలో నిజాంపేట, బాచుపల్లి, బండారి లేఅవుట్, నాచారం, ఆల్విన్ కాలనీ తదితర అనేక ప్రాంతాలు ముంపు నీటిలో చిక్కుకున్నాయి. వీటిని ఎంతమేర విస్తరించాలన్న దానిపైనా సర్వేలో గుర్తించి అందుకు అనుగుణంగా మార్కింగ్ చేశారు. ప్రస్తుతం నగరంలో పడే వర్షం నీటినీ పరిగణనలోకి తీసుకుని ఈ నాలాలను కనీసం పది అడుగుల మేర అదనంగా విస్తరించాల్సిందేనని నిపుణులు తేల్చి చెప్పారు. లేని పక్షంలో భారీ వర్షాలొస్తే అనేక కాలనీలు ముంపు నీటిలో ఉండాల్సిందేనని తేల్చి చెప్పారు.




'పదేళ్ల పాటు ఏగ్రామంలో పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించింది. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదు. అంతకు ముందు ఎంపీగా గెలిపిస్తే.. ఏ నాడూ పాలమూరు గురించి పార్లమెంట్‌లో ప్రస్తావించలేదు. తెలంగాణ సాధించుకున్న తర్వాత కూడా ఈ జిల్లాకు న్యాయం జరగలేదు. గతంలో కొందరు సీఎంలు పాలమూరు పేరు చెప్పి రాజకీయం చేశారు కానీ, జిల్లాకు చేసిందేమీ లేదు. భీమ, నె÷-టటెంపాడు, కోయిల్‌సాగర్, సంగంబండం, కల్వకుర్తి ప్రాజెక్టుల పదేళ్లలో ఎందుకు పూర్తి చేయలేదు. పదేళ్లలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే ఇవాళ చంద్రబాబుతో పంచాయితీ ఉండేది కాదు. వైఎస్ఆర్, జగన్ పోతిరెడ్డిపాడు ద్వారా కృష్ణా నీళ్లు రాయలసీమకు తరలించుకుపోతుంటే కేసీఆర్ నోరెత్తలేదు. నా మీద పగతో మక్తల్-నారాయణపేట-కొడంగల్ ప్రాజెక్టును పక్కన పడేశారు. ప్రజా పాలన సరిగా లేదని విమర్శలు చేస్తున్నారు. పదేళ్లు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారు, 12 ఏళ్ల నుంచి మోదీ ప్రధానిగా ఉన్నారు, 12 నెలలుగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అధికారంలో ఉంది. ప్రతిపక్ష నేతగా కేసీఆర్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి చర్చకు వస్తే ముఖ్యమంత్రిగా నేను సిద్ధం. గత పదేళ్ల పాలనపై చర్చిద్దాం.. చర్చలో ఓడితే ముక్కు నేలకు రాస్తా. పదేళ్లలో ఏమీ చేయని వాళ్లు ఏడాదిలోనే కాంగ్రెస్ ఏమీ చేయలేదని అంటున్నారు. పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు, పరిశ్రమలను అడ్డుకోవాలని కుట్రలు చేస్తున్నారు. మోసగాళ్ల మాటలు విని భూసేకరణను అడ్డుకోవద్దు. భూమి కోల్పోయిన వారికి మంచి పరిహారం ఇచ్చి న్యాయం చేసే బాధ్యత నాదని సీఎం అన్నారు. ఇకపోతే ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధి కోసం ఎన్ని వేల కోట్లయినా ఖర్చుచేస్తానన్నారు. నారాయణపేట జిల్లా అప్పకపల్లిలో మెడికల్ కాలేజీ,హాస్టల్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్.. 70 ఏండ్ల తర్వాత మహబూబ్ నగర్ జిల్లా వ్యక్తికి సీఎం అయ్యే అవకాశం వచ్చింది. జిల్లా అభివృద్ధి కోసం చేయాల్సినవన్నీ చేస్తా. నా జిల్లా అభివృద్ధి కోసం ఎన్నివేల కోట్ల రూపాయలైనా రాష్ట్ర బడ్జెట్లో కేటాయిస్తా. జిల్లా ప్రజల రుణం తీర్చుకుంటా. ఇక్కడి మెడికల్ కాలేజీకి చిట్టెం నర్సిరెడ్డి పేరు పెట్టాలని అదేశిస్తున్నా అని రేవంత్ అన్నారు. ఇక్కడి ఎమ్మెల్యే పర్ణికా ఓ డాక్టర్ కావడం ఇక్కడి మెడికోల అదృష్టమన్నారు. మీ అవసరాలు ఎంఎల్ఏ కు చెప్పాల్సిన పనిలేదు. ఈ వృత్తి ఓ మానవీయ దృకృథంతో చేయాల్సిన పని. ఇక్కడి పారా మెడికల్ సిబ్బందికి మిడిల్ ఈస్ట్ లో చాలా డిమాండ్ ఉంది.. ఆ కోవలో కూడా మీ ఉపాధి కోసం ప్రభుత్వం ఆలోచిస్తుంది. జీవితంలో ఇది చాలా కీలక సమయం.. మీరు వినియోగించుకుని చదువులో రాణించాలి. పేదలకు నాణ్యమైన వైద్యంఅందాలి. మారుమూల గ్రామాల పేదలకు వైద్య సేవలందిస్తాం. టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్ లేకుండా గొప్ప డాక్టర్లు కాలేరు. అద్దాల మేడలు అభివృద్ధి కాదని అంబేద్కర్ చెప్పారు. మెడికల్ కాలేజీలకు నిధుల లోటు రానివ్వం అని రేవంత్ అన్నారు.

# తెలంగాణకు ద్రోహం చేసిందే మీరంతా

మొదటిపేజీ తరువాయి...



నీటి వాటాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీస సోయి లేదని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యేలు గ్యాదరి కిశోర్, బొల్ల మల్లయ్య యాదవ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కృష్ణా నీళ్ల దోపిడీ జరుగుతున్నదని, అడ్డుకోవాలని హరీశ్ రావు సలహా ఇచ్చారన్నారు. శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టుల్లో వాటాకు మించి ఏపీ నీళ్లు తీసుకెళ్తున్నదని చెప్పారు. సాగర్ ఎడమ కాలువ కింద సాగు, తాగు నీటికి ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. మన హక్కుగా ఉన్న 123 టీఎంసీల గురించి మాట్లాడాలన్నారు. నీటి విషయంలో మంత్రులు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా మంత్రి ఉత్తమ్ కుమార్ చెత్త మాటలు మాట్లాడారు. ఉత్తమ్‌వి ఉత్తరకుమార మాటలు. రాష్ట్రానికి పొంచి ఉన్న ప్రమాదం గురించి మాట్లాడితే కాంగ్రెస్ నేతలు రాజకీయాలు మాట్లాడుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ, తెలంగాణలోనూ అన్యాయం చేసింది కాంగ్రెస్, బీజేపీలే. తెలంగాణకు సరైన నీటి వాటా దక్కకపోవడానికి చంద్రబాబు, రేవంత్ రెడ్డి, కాంగ్రెస్, బీజేపీలే కారణం. ఉత్తమ్ కుమార్ ఎవరో రాసిచ్చింది చదివారు. రేవంత్ రెడ్డి తిట్లతో సీఎం అయ్యారు. తాను కూడా అదే భాషతో మాట్లాడితే ముఖ్యమంత్రి అవుతానని ఉత్తమ్ అనుకుంటున్నారేమో. పదేండ్ల కేసీఆర్ పాలనలోసాగు తాగు నీళ్లకు ఎలాంటి కష్టం రాలేదు. రేవంత్ రెడ్డి మాట్లాడిన చెత్తనే కేసీఆర్ మీద ఉత్తమ్ మాట్లాడుతున్నారు. ఆయన మాట్లాడాల్సింది కేంద్రం మీద. పక్క రాష్ట్రం చంద్రబాబు మీద, ఏపీలో ప్రాజెక్టుల మీద. ప్రాజెక్టుల విషయంలో జగన్, చంద్రబాబు ఒకే వైఖరితో ఉన్నారు. తెలంగాణలో మాత్రం కేసీఆర్ ప్రాజెక్టులు కడుతుంటే కాంగ్రెస్ నేతలు కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకున్నారు. పోతిరెడ్డిపాడు ను వ్యతిరేకించి ఆనాడు మా పార్టీ వైఎస్ కేబినెట్ నుంచి బయటకు వచ్చింది. మాట్లాడుకుంటే తెలంగాణకు కాంగ్రెస్ చేసిన ద్రోహ చరిత్ర చాలా ఉంది. కృష్ణా జలాల్లో 50 శాతం వాటా కోసం ప్రయత్నిస్తున్నామని ఉత్తమ్ అంటున్నారు. ముందు ఉన్న పంటలను కాపాడటంపై దృష్టి పెట్టాలి. మోదీకి, చంద్రబాబుకు ఉత్తమ్ కుమార్ రెడ్డి భయపడుతున్నారు. జగన్ సీఎంగా రాష్ట్రానికి వస్తే గౌరవించుకోవద్దా. మీరు చంద్రబాబు దగ్గరికి క్యూ కట్టలేదా. మాట్లాడటానికి సిగ్గు ఉండాలి. కాంగ్రెస్ అవినీతి గురించి మాట్లాడుకుంటే అవినీతి అనే పదమే సిగ్గుపడుతుంది. ప్రతి దాంట్లో కమిషన్ అడుగుతున్న కాంగ్రెస్ నేతలా కేసీఆర్ గురించి మాట్లాడేది. మంత్రుల అవినీతి సంపాదన చిట్టా మా దగ్గర ఉంది. ప్రజలు కూడా చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ కార్యకర్తల దగ్గర మంత్రులు కమిషన్ తీసుకుంటున్నారు. పంటలను కాపాడుకోవడానికి సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించేందుకు మనకు దక్కాల్సిన కృష్ణా జలాలు దక్కాలి. దీనికోసం బీఆర్ఎస్ ఎంతకైనా తెగిస్తుంది. మంత్రులు కృష్ణా జలాలపై సోయి లేకుండా సొల్లు పురాణం చెబుతున్నారు. కాళేశ్వరాన్ని ఎండబెట్టారు కాబట్టే గతంలో మాదిరిగా సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలకు నీళ్లు రావడం లేదు. కేసీఆర్‌ను తిట్టడం బంద్ చేసి కృష్ణా జలాల వాటాను సాధించు కోవడం మీద మంత్రులు ద్రుష్టి పెట్టాలి. మా హయాంలో పదిహేడు పంట సీజన్లకు నీళ్లిచ్చాం. కేసీఆర్ హయంలో ఏపీకి నీళ్లు అక్రమంగా తరలిస్తే ఇన్ని పంటలు పండటం సాధ్యమా?అని ప్రశ్నించారు. రాష్ట్రంలో పెరిగిన పంట విస్తీర్ణం, పంట ఉత్పత్తికి సాగునీళ్ల సక్రమ వాడకమే కారణం. సర్పంచ్‌కు కూడా సమాధానం చెప్పలేని స్థాయి కాంగ్రెస్ నేతలది. వీళ్లా కేసీఆర్ గురించి మాట్లాడేది. ఇప్పటికైనా సోయి తెచ్చుకుని సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల్లో తెలంగాణకు న్యాయమైన వాటా దక్కేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి. అసలు నీళ్లను ఎట్లా కొలుస్తారో కాంగ్రెస్ నేతలకు తెలుసా. ఉద్యమం నుంచే టీఎంసీల గురించి తెలంగాణ ప్రజలకు కేసీఆర్ అవగాహన కల్పించారు. కేసీఆర్‌ను విమర్శించడానికి కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి సిగ్గుండాలి. కేంద్ర మంత్రులుగా ఉన్న వారికే కేఆర్ఎంబీ అధికారులతో మాట్లాడి తెలంగాణకు రావల్సిన నీళ్లు సాధించడం చేతకాదా అని జగదీశ్‌రెడ్డి ప్రశ్నించారు.

# మిర్చికి రూ.11,600 పైగా మద్దతు ధర ఇవ్వాలి

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 21: ఏపీలోని మిర్చి రైతులను ఆదుకోవాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కోరామని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. మిర్చికి రూ. 11,600 పైగా మద్దతు ధర ఇవ్వాలని కేంద్రాన్ని విజ్ఞప్తి చేశామన్నారు. దిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కీలక సమావేశం అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. మిర్చి ఎగుమతులు, ఏపీ మిర్చికి అంతర్జాతీయ మార్కెట్ కల్పించే అంశంపై భేటీలో చర్చించామని అన్నారు. సమస్య చెప్పిన వెంటనే కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ స్పందించారు. ఎగుమతిదారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. మార్కెట్ ధర, ఉత్పత్తి ఖర్చుకు మధ్య తేడా పరిశీలిస్తామన్నారు. ఏపీలో మిర్చి రైతులు కష్టాల్లో ఉన్నారని చెప్పాం. రాయలసీమ, గుంటూరు, పల్నాడు జిల్లాల మిర్చి రైతులకు లబ్ది కలిగేలా అన్ని చర్యలు తీసుకుంటామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజ్ఞప్తితో ఏపీ మిర్చి రైతుల సమస్యలపై కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి చర్యలు చేపట్టినట్లు రామ్మోహన్ నాయుడు తెలిపారు. మిర్చి రైతుల సమస్యలను సీఎం చంద్రబాబు కేంద్రం దృష్టికి తీసుకెళ్లారని, మిర్చి ఎగుమతులు పెంచేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నామన్నారు. మిర్చి రైతుల సమస్యలపై శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సుదీర్ఘ సమావేశం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు సమావేశంలో పాల్గొన్నారని తెలిపారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా రైతులను ఆదుకునే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. మిర్చి ఉత్పత్తి వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం లెక్కిస్తే రూ. 11,600 వచ్చిందని.. అంతకంటే ఎక్కువ మొత్తంలో రైతులకు అందేలా చర్యలు తీసుకుంటు న్నారని వెల్లడించారు. గతంలో మాదిరిగా ఇప్పుడు మిర్చి ఎగుమతులు జరగడం లేదన్నారు. మిర్చి ఎగుమతులు పెంచడం గురించి కూడా ఇవాల్టి సమావేశంలో చర్చించామన్నారు. రాష్ట్రంలో మిర్చి రైతులు, ఎగుమతిదారులతో సదస్సు పెట్టాలని నిర్ణయించామని తెలిపారు. సదస్సు ద్వారా వచ్చిన సలహాలు, సూచనల ఆధారంగా మిర్చి ఎగుమతులు పెంచడంపై దృష్టి పెడతామన్నారు. మిర్చి రైతుల ఆదాయం ఎలా పెంచాలన్నదే అందరం ఆలోచిస్తున్నామని చెప్పారు. చంద్రబాబు నాయుడు నేరుగా ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తెచ్చారన్నారు. రైతుల కష్టం తెలిసిన వ్యక్తి కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అని.. నిన్న ఢిల్లీలో లేనప్పటికీ మధ్యప్రదేశ్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏపీ సీఎంతో మాట్లాడారని తెలిపారు.

మొదటిపేజీ తరువాయి...



ఈరోజు ఢిల్లీ వచ్చిన వెంటనే అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించారన్నారు.మార్కెట్ రేటుకు, రైతుల పెట్టుబడి వ్యయానికి మధ్య ఉన్న గ్యాప్‌ను కేంద్రం నుంచి నిధులు తెచ్చి ఆదుకోవాలని చూస్తున్నామన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని రూ. 11,600 కంటే ఎక్కువగా నిర్ణయించాలని ఐసీఏఆర్‌ను కోరినట్లు చెప్పారు. మిర్చి ఎక్స్‌పోర్ట్స్ గతంలో జరిగినట్టు ఇప్పుడు జరగడం లేదని అన్నారు. మిర్చి పంట సేకరణను అత్యవసరంగా చేయిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. మార్కెట్ ఇంటర్వెన్షన్స్ స్కీం కింద 75? వరకు పొడిగిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారన్నారు. ఏపీలో మిర్చికి మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద క్వింటాల్‌కు 11600 లేదా ఉత్పత్తి వ్యయం జోడించి రూ. 12,000 పైచిలుకు ధరను అందించాలని అడిగామన్నారు. ధర విషయంలో ఐసీఏఆర్ అధికారులకు కేంద్రమంత్రి ఆదేశాలిచ్చారని.. ఎగుమతులను స్థిరీకరించే అంశంపైన సమావేశంలో చర్చకు వచ్చిందన్నారు. ఎగుమతుల సమస్యను పరిష్కరించడానికి ఎగుమతి దారులతో సమావేశం కావాలని నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. మిర్చి రైతుల విషయంలో వీలైనంత త్వరగా కేంద్రం నిర్ణయం తీసుకోవాలని కోరామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# స్మార్ట్ మీటర్ల ముప్పు పొంచే ఉంది.!

మొదటిపేజీ తరువాయి...

కేంద్ర ప్రభుత్వంతో జరిగిన ఒప్పందం మేరకు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ పంపులకు విద్యుత్ మీటర్లు ఇప్పటికే రాష్ట్రమంతా బిగిస్తున్నా...టిడిపి వచ్చాక దీనిపై స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ రాబోయే కాలంలో ఉండదు. రాష్ట్ర ప్రభుత్వం మీటర్లు బిగించినా ప్రభుత్వమే విద్యుత్ ఛార్జీలు భరిస్తుందనే మాటలు ఎంతో కాలం చెల్లవు. విద్యుత్ ఉత్పత్తి చేసే జెన్‌కోలు, డిస్కంల ప్రయివేటీకరణ జరిగితే దాని దుష్ఫలితాలు తీవ్రంగా ఉంటాయని లెఫ్ట్ నేతలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ప్రయివేటీకరణ విధానాలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. ఇదిలావుంటే నెల్లూరు జిల్లాలోని శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్ అత్యాధునికమైన సూపర్ క్రిటికల్ సాంకేతిక నైపుణ్యంతో నడుస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని జెన్‌కో సంస్థ ఆధ్వర్యంలో 1600 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో పనిచేస్తున్నది. మరో 800 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో యూనిట్-3 నిర్మాణం 90 శాతం పూర్తి అయ్యింది. దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్‌కు నష్టాలు వస్తున్నాయనే పేరుతో ప్రయివేటుకు అప్పగించాలనడం దారుణం అని ప్రజలు, విపక్షాలు విమర్శిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం బొగ్గు కొరతను సృష్టించి నష్టాలు వస్తున్నాయని నెపం వేస్తున్నదని టిడిపి ఆరోపిస్తోంది. ప్రభుత్వం తరపున డిస్కంలు ఇచ్చే ఆర్డర్‌ను బట్టి విద్యుత్ ఉత్పత్తి చేయాలి. ప్రైవేటీకరణ కారణంగా ప్రజలపై రాబోయే కాలంలో భారాలు తీవ్రంగా పడతాయని విమర్శలు ఉన్నాయి.గ్రామీణ ప్రాంతాల్లో గతంలో పంచాయతీలకోసం కొనుగోలు చేసిన మోటర్లు, పంపుసెట్లు మాయం చేశారని.... వీటిని రికవరీ చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడంలో అధికారులు చాలా నిర్లక్ష్యం చూపుతున్నారన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు సకాలంలో మరమ్మతులు చేయకపోవడంతో రైతులు పంటలను నష్టపోవాల్సి వస్తోందన్నారు.

# పదేళ్లపాటు తెలంగాణను దోచకున్న కెసిఆర్

మొదటిపేజీ తరువాయి...

రాష్ట్రంలో మార్పు తెస్తామని చెప్పి రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చినా,ఆచరణలో అమలు చేయడం లేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయి.. ప్రకటనలు ఫస్ట్ పేజీల్లో ఉన్నాయి..పనులు మాత్రం ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. మంత్రుల్లో సఖ్యత లేదని చెప్పారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఎమ్మెల్సీ ఎన్నికల తీర్పు రానుందని జోస్యం చెప్పారు. శుక్రవారం మెదక్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ మాత్రమే అన్ని స్థానాలకు పోటీచేస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ భవిష్యత్‌కు ఎమ్మెల్సీ ఎన్నికలు దిశానిర్దేశం చేసేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అన్నివర్గాల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని ఆరోపించారు. రేవంత్ ఇచ్చిన ఏ ఒక్క హామీని ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని.. మిగిలిన యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి రేవంత్ ప్రభుత్వం చేతులు ఎత్తేసిందని మండిపడ్డారు. ప్రతి దళిత కుటుంబానికి రూ 12లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి మరిచారని మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి దివాళా తీసిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఐదు డీఏలపై రేవంత్ ఎందుకు నోరుమెదపడం లేదని ప్రశ్నించారు. రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇవ్వడం లేదని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ పోయి రేవంత్ వచ్చిన కూడా ప్రజల బతుకులు మారడం లేదని చెప్పారు. రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వా లు ఉన్నచోట అభివృద్ధి వేగంగా జరుగుతోందని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ పాలిత రాష్టాల్లో్ర అవినీతికి పెద్దపీట వేశారని ఆరోపించారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఉన్న రాష్టాల్లో్ర మంచి పాలన జరుగుతుందని చెప్పుకొచ్చారు. తెలంగాణలో మంచి పాలన రావాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత అన్ని వర్గాల సమస్యలపై ఉద్యమిస్తామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

కన్నీరు కారుస్తు న్నారు నిజానికి విద్యుత్ బిల్లులు,విద్యుత్ కోతలు ముందునుంచీ తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఇరు తెలుగు రాష్ట్రాల్లో వివిధ విద్యుత్ సమస్యలు వేధిస్తున్నాయి. గతంలో ప్రభుత్వాలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోలేదు.లోపాలు బయటకు రాకుండా... లోపాల వార్తలను ప్రచురించ కుండా కట్టడి చేయించింది. ఇప్పుడేమో గతంలో అధికారంలో ఉన్న పార్టీ గగ్గోలు పెడుతున్నది. విద్యుత్ అందక ఆందోళనలు చేసిన రైతులు అప్పుడూ ఉన్నారు.. ఇప్పుడు కూడా ఉన్నారు. ఇప్పుడు అవే వార్తలను బలంగా ప్రచారం చేస్తున్న తీరు గత పాలకుల దుర్నీతిని తెలియ చేస్తోంది. తెలంగాణలో బెటర్‌మెంట్ ఛార్జీలతో షాక్‌లు ఇచ్చారు. విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచేశారు. ఇక ఎపిలో వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించడంతో పాటు..విద్యుత్ కోతలు ఆందోళనకు గురి చేస్తున్నాయి.. ఛార్జీల పెంపు ఇప్పటికే తడిసి మోపెడు చేశారు. తెలంగాణలో 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పినా నష్టాలను తట్టుకోలేని విధంగా తయారు చేశారు. గత కెసిఆర్ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలు ఆందోళన కలిగించేలా ఉన్నాయి. వినియోగదారులకు దిమ్మతిరిగేల బిల్లులు వస్తున్నాయి. ఒక్కసారిగా వేల రూపాయల విద్యుత్ బిల్లులు చూసి వినియోగదారులు షాక్‌కు గురవుతున్నారు. కోలుకోలేని విధంగా విద్యుత్ చార్జీలు అప్పుడే పెంచేసారు.. విద్యుత్ వినియోగంలో పెరిగిన లోడ్‌కు సంబంధించి డెవలప్‌మెంట్ చార్జీల రూపంలో సెక్యూరిటీ డిపాజిట్‌లు వసూలు చేయడం వంటివన్నీ చేసేశారు. దీనిని కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సవరించాల్సి ఉంది. కిలోవాట్ లోడ్ జీఎస్‌టీతో కలుపుకుని సుమారు రూ.1500 డెవలప్‌మెంట్ చార్జీలు వడ్డించినట్లు నాటి విద్యుత్‌శాఖ అధికారులు చెప్పారు. బాయిలకాడ మీటర్లు పెట్టమని చెబుతూ వచ్చిన కెసిఆర్..ఇలా గృహ వినియోగ దారులపై ఎడాపెడా ఛార్జీలు వేసి ముక్కు పిండి వసూలు చేయించారు. ఘనత వహించిన పాలకుల కాలంలో వందల్లో వచ్చే బిల్లులు వేల రూపాయల్లో వచ్చాయి. వివిధ ఛార్జీల పేరుతో అదనపు బాదుడు సామాన్య, మధ్య తరగతి ప్రజలను షాక్‌కు గురిచేసాయి. వీటిని సవరించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఎపిలో కూడా జగన్ హయాంలో విద్యుత్ చార్జీల భారం మోపారు. వాటిని కూడా అధికారంలోకి వచ్చిన టిడిపి సవరించడం లేదు. ఇళ్లలో ప్రతినెల రూ.200 నుంచి రూ.500లోపు విద్యుత్ బిల్లులు వస్తుండేవి. డెవలప్‌మెంట్ చార్జీలు ఒక్కసారి మాత్రమే వస్తాయని అవి తప్పనిసరిగా కట్టాల్సి ఉంటుందని విద్యుత్‌శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ భారం ఇప్పటికీ పడుతూనే ఉంది. ఇక ఎపిలో పరిస్థితి మరోలా ఉంది. పల్లెల్లో ఎప్పుడంటే అప్పుడు విద్యుత్ కట్ అవుతోంది. 9గంటల వ్యవసాయ విద్యుత్ అమలు కావడం లేదని రైతులు వాపోతున్నారు. విద్యుత్ కోసం రాత్రిళ్లు రైతులు పొలాల వద్ద పడిగాపులు పడుతున్నారు. లోడ్ పెరగడమే కారణం అంటున్న అధికారులు జిల్లాల్లో అనధికార విద్యుత్ కోతలు అమలు చేస్తున్నారు. కరెంటు ఎప్పుడు వస్తుందో ... ఎప్పుడు పోతుందో తెలియక ప్రజలు అల్లాడుతున్నారు. ముఖ్యంగా సమాచారం ఇచ్చేవారు లేకపోవడం తో విద్యుత్ మోటార్ల వద్ద రైతులకు కాలం గడుపుతున్నారు. వేసవి ప్రారంభం కాకుండానే ఇలా ఉంటే ముమ్మందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. ఎన్నికల కాలం కావడంతో పట్టించుకునే వారు కరువయ్యారు. చిన్న పరిశ్రమలకూ విద్యుత్ కష్టాలు తప్పడం లేదు. పూర్తిస్థాయిలో వరిసాగుకు నీరు అందటం లేదు. రాత్రిపూట ఫీడర్లు, సబ్‌స్టేషన్ల వారీగా కరెంటు ఇవ్వడంతో రైతులు వంతుల వారీగా రాత్రిపూటే పొలాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఇకపోతే గ్రామీణ ప్రాంతాల్లో అనధికార విద్యుత్ కోతలను అమలు చేశారు. ముఖ్యంగా విద్యుత్ వినియోగం అనూహ్యంగా పెరిగిన సందర్భాల్లో గృహ విద్యుత్ వినియోగదారులకు సాయంత్రం, రాత్రి సమయాల్లో గంటనుంచి రెండుగంటల పాటు అనధికార కోతలు విధిస్తున్నారు. విద్యుత్ లోడ్ పెరిగిన సమయంలో అందుకు అనుగుణంగా డివిజన్ల వారీగా కోతలు విధిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఈ కోతలు మరింత పెరిగే అవకాశముందని అధికార వర్గాల సమాచారం. వ్యవసాయ సర్వీసులకూ గంటనుంచి రెండు గంటలపాటు అనధికార కోతలు అమలు చేస్తున్నారు. వ్యవసాయ అవసరాలకు పగటిపూట 9 గంటల పాటు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్న ప్రభుత్వ ప్రకటనలు క్షేత్రస్థాయిలో అమలు కావటం లేదు. పరిశ్రమలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండటం లేదని చెబుతున్నప్పటికీ చిన్నతరహా పరిశ్రమలకు కోతల బెడద తప్పటం లేదు. దీనితో రైతులకు తీవ్ర ఇక్కట్లు తప్పడం లేదు. రబీలో మొక్కజొన్న, జొన్న పంటలూ అధికంగా సాగు చేస్తున్నారు. ఈ పరిస్థితిలో 5గంటలకే కుదిస్తే ఎలాగని రైతులు మండిపడుతున్నారు. గ్రామీణ ప్రాంతంలో 5 గంటల నుంచి 8 గంటలపాటు విద్యుత్ కోత విధిస్తున్నారు. దీంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు గ్రామాల్లో లోవోల్టేజ్ సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. వ్యవసాయపంపు సెట్లకు ఉదయం 9గంటల విద్యుత్ సరఫరా చేయాల్సివుంది. అది సక్రమంగా అమలు కాకపోవడంతో మొక్కజొన్న, తెల్లజొన్న, అపరాల సాగుకు వ్యయ ప్రయాసలకోర్చి నీరు పెట్టుకోవాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. పట్టణ ప్రాతాల్లో రోజుమార్చి రోజు ఏదో ఒక ప్రాంతంలో విద్యుత్ లైన్ల మరమ్మతులు చేస్తున్నారు. దీనితో ఐదు గంటలపాటు సరఫరా నిలిపివేస్తున్నారు. వేసవి ప్రారంభం ముందే కోతలు మొదలయ్యాయని ముందు ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఎన్నికల విధులను సిబ్బంది పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశమందిరం లో ఫిబ్రవరి 27 న నిర్వహించబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పి ఓ, ఎ పి ఓ,ఓపిఒ,మైక్రోఅబ్జర్వర్ లకు నిర్వహించిన శిక్షణలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ఫిబ్రవరి 27 నాడు నిర్వహించడం జరుగుతుందని ఎ ఒక్కరికి విధుల నుండి మినహాయింపు లేదని అందరు తప్పనిసరిగా హాజరు కావాలని విధుల పట్ల ఎవరు అలసత్వం వహించరాదు అని సూచించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పింక్ కలర్ బ్యాలెట్ పేపర్ ద్వారా నిర్వహిస్తారని, బ్యాలెట్ పేపర్ పై ప్రాధాన్యత ప్రకారం ఎలక్షన్ కమిషన్ వారు ఇచ్చే వైలెట్ స్కెచ్ పెన్ తో మాత్రమే పోటీ చేసే అభ్యర్థుల పేర్లకు ఎదురుగా 1,2,3 వగైరా రోమన్ అంకెలు సీరియల్ ప్రకారం వేయాలని, మధ్యలో అసంపూర్తిగా నెంబర్లు వేసిన, పేర్లు రాసిన, తెలుగు ఇంగ్లీష్ అక్షరాలతో రాసిన ఓటు చెల్లదు అని అన్నారు. ఫిబ్రవరి 26 నాడు ఉదయం 7 గంటల కే సిబ్బంది అందరు బ్యాలెట్ పంపిణి కేంద్రాలకి చేరుకోవాలని, అక్కడ తమకి కేటాయించిన పోలింగ్ కేంద్రం కు సంబంధించి ఓటర్ల జాబితా, అన్ని ఫారం లు, బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్స్ లు, ఎలక్షన్ సామాగ్రి, ఇండెలీబుల్ ఇంక్ బాటిల్ లాంటివి అన్ని ఉన్నాయో లేవో జాగ్రత్తగా పరిశీలించి నిర్ధారణ చేసుకోవాలని లేకపోతె అధికారులకు తెలియపర్చాలని అన్నారు. సిబ్బంది ఎలక్షన్ సామాగ్రి తీసుకొని ఎలక్షన్ కమిషన్ ఏర్పాటు చేసిన బస్సు ద్వారానే ఎస్కార్ట్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.ప్రతి పోలింగ్ కేంద్రానికి పి ఓ, ఏ పి, ఓ, ఇద్దరు ఓ పి ఓ లు అనే నలుగురు సిబ్బందిని కేటాయిస్తారని పి ఓ పోలింగ్ కేంద్రానికి మొత్తం సూపర్ వైజ్ చేయాలని,ఎ పి ఓ మార్క్డ్ కాఫీ కి ఇంచార్జి గా ఉంటూ పురుషులకి రెడ్ పెన్ తో అందరు లైన్ గీయాలనీ, స్త్రీ ఓటర్లకి అందరు లైన్ తో పాటు సీరియల్ నంబర్ టిక్ కొట్టాలని, థర్డ్ జెండర్ లకి అందరు లైన్ తో పాటు స్టార్ మార్క్ పెట్టాలని తెలిపారు.ఫస్ట్ ఓ పి ఓ ఎలక్షన్ కమిషన్ ఇండెలీబుల్ ఇంక్ తో ఎడమ చేతి చూపుడు వేలుపై చర్మం నుండి గోరు వరకు గీత గీయాలనీ అలాగే బ్లైయిండ్ ఓటర్లు వస్తే వారితో పాటు కంపానీయన్ ని అనుమతించి బ్లైయిండ్ వారికి ఎడమ చేతి చూపుడు వేలుకి , ఇంక్ తో గుర్తు పెట్టాలని అన్నారు.2వ ఎ పి ఓ బ్యాలెట్ పేపర్ కి ఇంచార్జి గా ఉంటారని ఓటర్ తో కౌంటర్ ఫైల్ మీద సంతకం /వేలు ముద్ర తీసుకోవాలని ఎలక్షన్ కమిషన్ సూచించిన 16 డాక్యుమెంట్ల లో ఏదైనా అనుమతించవచ్చు అని ఓటర్ ఓటర్ కార్డు తెస్తే %వజా% అని, వేరే గుర్తింపు కార్డు తీసుకవస్తే చివరి 4 నెంబర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 27 నాడు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరం లో ఎలాంటి రాజకీయ ప్రచారాలు చేయరాదని, 200 మీటర్ల దూరం లో పోలింగ్ స్లిప్స్ ఇచ్చుకోవచ్చని తెలిపారు.పోటీ చేసే అభ్యర్థి ముగ్గురు ఎజెంట్స్ ని నియమించుకోవచు కానీ ఒక్కసారి ఒక్కరికి మాత్రమే అనుమతి ఉంటుందని మరో ఇద్దరు బయట ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రం లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాతో కూడిన ఫారం 7 బి ని అతికించాలని ఉదయం 7:30 గంటలకు పోలింగ్ ఏజెంట్ లను పోలింగ్ కేంద్రంలోకి అనుమతించి వారి సమక్షంలో బ్యాలెట్ బాక్స్ ఖాళీగా ఉందని చూపించి ఏజెంట్స్ సంతకాలు తీసుకొని బ్యాలెట్ బాక్స్ సీల్ చేసి 8:00 గంటలకి పోలింగ్ మొదలు పెట్టాలని సూచించారు.ప్రతి 2 గంటలకి ఒక్కసారి పోలైనా ఓట్లు సంఖ్యను పి ఓ డైరీ లో నమోదు చేసుకుంటూ ప్రిసైడింగ్ అధికారి పై అధికారులకి తెలియజేయాలనీ సాయంత్రం 4:00 గంటలకి ఓటు వేయటానికి పోలింగ్ కేంద్ర ఆవరణలో ఓటర్లు క్యూ లో నిల్చొని ఉంటే వారికి చివరి నుండి మొదటి వ్యక్తికి సీరియల్ ప్రకారం నెంబర్లు ఇవ్వాలని తెలిపారు.తక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు మధ్యాహ్న సమయానికే వంద శాతం పోల్ అయినా కానీ సాయంత్రం 4:00 గంటల వరకు పోలింగ్ కేంద్రాలు మూసివేయకూడదని సాయంత్రం 4:00 గంటల తర్వాత ఎజెంట్స్ సమక్షంలోనే బ్యాలెట్ బాక్స్ లు సీల్ చేసి ఎజెంట్స్ కి ఫారం -16 ఇచ్చి ఎస్కార్ట్ ద్వారా పోలింగ్ రిసీవింగ్ కేంద్రాలకు తరలించాలని తెలిపారు. ఫారం 14 ద్వారా ఛాలెంజ్ ఓటు నమోదు చేయాలని, ఫారం 15 ద్వారా టెండర్ ఓటు నమోదు చేయాలని, విజిటర్స్ ఎవరైనా వస్తే వారితో సంతకం తీసుకోవాలని, అధికారులు ఖచ్చితంగా ఐ డి కార్డులు ధరించాలని,పోలింగ్ కేంద్రం లోకి మొబైల్, ఆయుధాలు అనుమతి లేదని కంపార్ట్మెంట్ ని వీడియో తీయకూడదని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.తదుపరి పి పి టి ద్వారా ఎలక్షన్ ట్రైనర్స్ ఎన్నికల నిర్వహణ గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమం లో ఎలక్షన్ సూపరిటీడెంట్ శ్రీనివాసరాజు, డి టి వేణు, ఎలక్షన్ ట్రైనర్స్ రమేష్, వెంకటేశ్వర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆతిశీ విమర్శించారు. దీనిపైనే సీఎం స్పందన వచ్చింది. నిన్న రామ్‌లీలా మైదానంలో భారీ భద్రతా ఏర్పాట్ల మధ్య వైభవంగా నిర్వహించిన కార్యక్రమంలో దిల్లీ 9వ ముఖ్యమంత్రిగా రేఖాగుప్తా ప్రమాణం చేసిన సంగతి తెలిసిందే. ప్రమాణ కార్యక్రమం ముగిసిన వెంటనే ఆమె సచివాలయానికి వెళ్లి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 నాటికి అర్హులైన మహిళల బ్యాంకు ఖాతాల్లో నెలవారీ ఆర్థిక సహాయం రూ.2,500 జమ చేస్తామని తెలిపారు. దిల్లీ అభివృద్ధి కోసం ఒక్కరోజు కూడా వృథా చేయకుండా శ్రమిస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న 14 కాగ్ రిపోర్టులను అసెంబ్లీ తొలి సమావేశాల్లోనే సభలో ప్రవేశపెడతామని చెప్పారు. ఆమె అధ్యక్షతన దిల్లీ సచివాలయంలో గురువారం రాత్రి 7 గంటల సమయంలో తొలి మంత్రివర్గ భేటీ జరిగింది. అనంతరం మంత్రులందరితో కలిసి యమునా ఘాట్ వద్దకు వెళ్లి హారతి నిర్వహించారు.

# పట్టభద్రుల గొంతుక - ప్రసన్న హరికృష్ణ

## గెలిపించుకుందాం! సమస్యలు పరిష్కరించుకుందాం!!

## జిల్లా ఇంచార్జి డాక్టర్ తుమోజు జగదీశ్వరా చారి



హుస్నాబాద్, యదార్థవాది ప్రతినిధి ఫిబ్రవరి 21: ఎన్నికలు వస్తున్నాయి పోతున్నాయి శాసనమండలి వేదిక గా పట్టభద్రుల గురించి మాట్లాడిన సందర్భం ఇంతవరకు చూడలేదని,పట్టభద్రుల, ఉద్యోగుల నిరుద్యోగుల జీవితాలలో మమేకమై,వారి బాధలు తెలిసిన ప్రసన్న హరికృష్ణ ను గెలిపిస్తే శాసన మండలి లో పట్టభద్రుల గొంతుకై సమస్యలు పరిష్కరిస్తాడని వారి భాదలను చట్టసభలో వినిపిస్తాడని భారీ మెజారిటీ తో గెలిపించాలని టీమ్ సిద్దిపేట జిల్లా ఇంచార్జి డాక్టర్ తూమోజు జగదీశ్వరా చారి పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటిదాకా ఎంతోమంది రాజకీయ నాయకులకు ఓటు వేసి గెలిపించినా పట్టభద్రుల గురించి ఒక్కసారి కూడా శాసనమండలి వేదిక గా ఏ ఒక్కరు కూడా నిరుద్యోగులు ,పట్టభద్రుల గురించి మాట్లాడిన సందర్భం ఎప్పుడు చూడలేదని ఇకనుండి పట్టభద్రుల గొంతుకగా నిలబడి సమస్యల పరిష్కారం వైపు ఆలోచన చేయగలిగే విద్యావంతున్ని, ఉద్యోగుల నిరుద్యోగుల సమస్యల పట్ల అవగాహన ఉన్న హరికృష్ణ ను గెలిపించుకోవడం కోసం విద్యావంతులు ముందుకు రావాలని పేర్కొన్నారు. ఆన్లైన్,ఆఫ్లైన్ కోచింగ్ ద్వారా ఎన్నో వేలమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన ఆయనకు పట్టభద్రులే కార్యకర్తలు, లీడర్ లు గా తోడు ఉండాలని కోరారు.ప్రభుత్వానికి పట్టభద్రులకు వారధి గా నిలబడే వ్యక్తి అని ,ఒక నాయకుడిగా కాకుండా సేవకుడిగా వస్తున్న ప్రసన్న హరికృష్ణను మనస్ఫూర్తిగా దీవించి శాసన మండలి కి పంపాలని పట్టభద్రులను కోరారు ఈ కార్యక్రమం లో సామాజిక సేవ సీనియర్ నాయకులు కొయ్యాడ కొమురయ్య, హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ తాల్లపల్లి వెంకటేష్, పోలు శంకర్, బీఎస్పీ హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రాజు, కోహెడ ప్రసన్న హరికృష్ణ టీం ఇంచార్జ్ కాత శ్రీకాంత్ ,మౌటం ప్రదీప్, బీఎస్పీ మండల అధ్యక్షులు వేల్పుల మహేష్, ఉపాధ్యక్షులు చిట్యాల అశోక్ మరియు తదితులు పాల్గొన్నారు

# త్రాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు

## జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్

సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 21: సూర్యాపేట పట్టణంలోని ప్రజలకి రానున్న వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగు చర్యలు తీసుకొని నీటిసరపరా సక్రమంగా సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి అని జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ , మిషన్ భగీరథ (గ్రిడ్),ఇంట్రా , పబ్లిక్ హెల్త్ డిపార్ట్ మెంట్ అధికారులు మరియు 48 వార్డు ల నీటిసరఫరా లైన్ మెన్ లతో రివ్యూ సమావేశం నిర్వహించి పట్టణంలో జి ఎల్ ఎస్ ఆర్, ఈ ఎల్ ఎస్ ఆర్ ట్యాన్క్ ల వారీగా జరుగు చున్న పంపింగ్ వివరాలను రా వాటర్ పంపింగ్ వివరాలను వార్డుల వారీగా వున్న నీటిసమస్యలను లైన్ మెన్ లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లైన్ మెన్లు తమవార్డ్ లలో వున్న నీటి సమస్యలు జంక్షన్లు కలిపి నీరు ప్రెషర్ ఇవ్వాలి అని,పాత పైపు లైన్ల స్థానంలో కొత్త పైపులైన్లు వేయాలి అని, లీకేజీలు రిపేరు చేయించాలి అని విలీన గ్రామాలలో మిషన్ భగీరథ నీరు సరపరా చేయు ప్రాంతాలలో గ్రిడ్ వారు నిర్మాణం చేసిన వాటర్ ట్యాన్కు నిరుపయోగంగా వున్నాయి అని లోప్రెషర్ వల్ల నీరు ట్యాన్క్ లకు ఎక్కడం లేదని తెలిపారు.



పట్టణంలో ప్రజలు తమ ఇండ్లలో నల్లాలకు నేరుగామోటార్లు పెట్టటం వల్ల కొన్ని గృహాలకు నీరు సరఫరా కావడం లేదని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ , మున్సిపల్ ఇంజనీర్లు కో ఆర్డినేషన్ తో 20 రోజులలో లోగా ప్రాబ్లమ్స్ క్లియర్ చేయాలి, జంక్షన్లు కలపాలిఅని అధికారులని ఆదేశించారు.ప్రతి 15 రోజులకొక సారి వాటర్ టెస్టింగ్ చేయించి రిపోర్ట్ సమర్పించాలి అన్నారు, త్రాగునీటి సరఫరాలో మురుగు నీరు కలవకుండా చూడాలని వాటర్ ట్యాన్క్ లను శుభ్రపరచాలి అని అన్నారు.వాటర్ లైన్ మెన్ లు డ్రెస్ కోడ్,అమలు చేయాలి అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్, పబ్లిక్ హెల్త్ ఇఇ గిలకత్తుల సత్యనారాయణ, ఇంట్రా ఇఇ కరుణాకర్ రెడ్డి, గ్రిడ్ ఇఇ శ్రీనివాసరావు, మున్సిపల్ ఇఇ యం.కిరణ్ , డి.ఈ లు సత్యారావు,ఎ.ఇ లు తిరుమలయ్య ,నరేందర్,రాజిరెడ్డి,ఆర్వో కళ్యాణి ,యండి .గౌసుద్దీన్ ,ఎస్ .ఎస్ .ఆర్ ప్రసాద్ ,సయ్యద్ సమ్మి, వేణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మానవాళికి ఎర్ర జెండా దిక్సూచి

## దేశ భవిష్యత్తును మార్చేది సోషలిజమే....

## యంసిపి(ఐయు)రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వెంకన్న




సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 21: ప్రపంచ మానవాళికి విముక్తి చూపించేది ఎర్ర జెండా మాత్రమేనని యం. సి. పి. (ఐ యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 21 రెడ్ బుక్ డే సందర్భంగా మాట్లాడుతూప్రపంచంలో దోపిడి, పీడన, వివక్షత, అణచివేత, ఆర్థిక సమానతలు ఉన్నంతకాలం కమ్యూనిజం అజెయం గా నిలుస్తుంది అన్నారు. దేశ భవిష్యత్తును మార్చేది సోషలిజమే అంతిమ పరిష్కారం అన్నారు. పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గర్జించేది కమ్యూనిస్టులేనని అన్నారు. ప్రపంచ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని ఆపాలనిడిమాండ్ చేశారు. గత సంవత్సరంఇరుదేశాల ఘర్షనుల మూలంగావేలాదిమందిప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు.యుద్ధం ఇలాగే కొనసాగితే మరింత మరణ హోమం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో ప్రపంచ దేశాల మధ్య యుద్ధాలు జరగాకుండా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను అమలు చేయాలని అన్నారు. జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ అధ్యక్షతన జరిగిన ఈ చర్చ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య నల్లగొండ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి నాయకులు ఏపూరి సోమన్న మోహన్ నాయక్ భరత్ కిరణ్ శ్రీను రాములు వేణు తదితరులు పాల్గొన్నారు.

పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా గట్టి నిఘా పెట్టాలని ఆయన సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను జిల్లాల్లో పకడ్బందీగా అమలు చేయాలని, డబ్బు, మద్యం, ఇతర ఆభరణాలు పరికరాల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయకుండా జాగ్రత్త పడాలని, క్షేత్రస్థాయి నుంచి వచ్చే సమాచారంతో ఎప్పటికప్పుడు దాడుల నిర్వహిస్తూ వీటిని నిరోధించాలని అధికారులకు తెలిపారు. టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగే ఎన్నికలలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన మేర సౌకర్యాలు ఉండే విధంగా చూడాలని, పోలింగ్ కేంద్రాలకు సంబంధిత అధికారులు వెళ్లి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు తనిఖీ చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, అక్కడ సీసీ కెమెరాలు లేదా నిరంతరాయంగా వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని, జిల్లాలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని, ప్రతి పోలింగ్ బృందానికి అవసరమైన మేర పోలింగ్ సామాగ్రి, పోస్టల్ బ్యాలెట్ పత్రాలు, పోస్టల్ బాక్స్ అదేవిధంగా చూడాలని, వీటి తరలింపుకు అవసరమైన వాహనాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు అందించాలని ఆయన తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని , ప్రతి రెండు గంటలకు పోలింగ్ వివరాలను ప్రకటించాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను జాగ్రత్తగా రిసెప్షన్ కేంద్రాలకు తీసుకొని రావాలని, పోలీస్ భద్రతతో బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు తరలించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, సిరిసిల్ల జిల్లాలో పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు 22 వేల 397 మంది, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు 950 మంది ఓటర్లతో ఓటు హక్కు వినియోగించుకుకొనున్నారని తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు 28 పోలింగ్ కేంద్రాలు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు 13 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని, ప్రతి పోలింగ్ కేంద్రంలో రిజర్వ్ సహా మొత్తం 181 మంది సిబ్బందిని నియమించడం జరిగిందని, వీరికి అవసరమైన శిక్షణ అందించమని అన్నారు. ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పత్రాలు అందుబాటులో ఉన్నాయని, రెవెన్యూ డివిజన్ అధికారులు తహసిల్దార్లు వచ్చే పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయించి అక్కడ అవసరమైన కనీస మౌలిక వసతులు కల్పించాలని చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా, వెబ్ టెస్టింగ్ ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు రిపోర్ట్ అందించేలా వ్యవస్థ సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు రాజేశ్వర్ రాధాబాయి డి ఆర్ డి ఓ శేషాద్రి జెడ్పి సీఈవో వినోద్ కుమార్ డి.డబ్ల్యు.ఓ లక్ష్మీరాజం సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 21: ఈ నేల 27న నిర్వహించనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. శుక్రవారం మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గం మరియు వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల పోలింగ్ మరియు కౌంటింగ్ ఏర్పాట్లుపై ఆయా జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలను పగడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. పోలింగ్ ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందని ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈనెల 25వ తేదీలోగా ఓటర్లకు పోలింగ్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ల సౌలభ్యం కోసం త్రాగునీరు, మరుగుదొడ్లు తదితర కనీస వసతులను కల్పించాలని అన్నారు. జిల్లాలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటరు పాటించాల్సిన నియమాలు వివరాలు ఏర్పాటు చేయాలని, ఓటింగ్ వివరాలను సమయానికి ఎప్పటికప్పుడు రిపోర్టు రూపంలో అందించాలన్నారు. ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి, కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ అనురాధ, జిల్లా అదనపు కలెక్టర్లు గరిమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా

# ప్రభుత్వ స్థలాలు కాపాడాలి



జగిత్యాల, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి21: గోలపెల్లి మండల కేంద్రంలో నీ ప్రభుత్వ స్థలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.. శుక్రవారం గొల్లపెల్లి మండల కేంద్రంలోని రామాలయం గుట్టని సంబంధిత అధికారులతో కలసి పరిశీలించారు. గుట్ట ప్రాంతాల్లోని సర్వేనెంబర్ 735,544 లో 125.23 ఎకరాలలో ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గుట్ట వెనకాల గృహాలు నిర్మించుకొని ఉన్న ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలలో ఇండ్ల నిర్మాణం చేసుకున్న గృహాలను గుర్తించి వాటిని వెంటనే తొలగించాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా ఉండేందుకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం గొల్లపల్లి మండల అబ్బాపూర్ గ్రామంలో నర్సరీ ఆయిల్ ఫామ్ తోటను అధికారులతో కలిసి పరిశీలించారు. నర్సరీ ఆయిల్ ఫామ్ సాగు వల్ల కలిగే ఉపయోగాలను కలెక్టర్ అధికారులు తెలిపారు. రైతులకు నాణ్యమైన మొక్కలను అందించాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం పనులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో, డిఆర్డిఓ రఘు వరుణ్, ఎమ్మార్వో హార్టికల్చర్ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధాస్సు అందిపుచ్చుకోవాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 21: కృత్రిమ మేధా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన ఆరు జిల్లాల్లో పగడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లను విద్యాశాఖ కార్యదర్శి యోగితా రానా హైదరాబాద్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా ఆదేశించారు. శుక్రవారం మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ జూమ్ మీటింగ్లో పాల్గొన్నారు. విద్యాశాఖ సెక్రెటరీ యోగితారాన కృత్రిమ మేధా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమం పై పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన 06 జిల్లాల జిల్లా కలెక్టర్లకు జూమ్ మీటింగ్ ద్వారా పలు సూచన చేస్తూ కృత్రిమ మేధ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నారాయణపేట, మేడ్చల్, భూపాలపల్లి, ఈ ఆరు జిల్లాల్లో ఒకో జిల్లాకు ఆరు పాఠశాలను ఎంపిక చేసి అమలు చేయాలన్నారు. ప్రాథమిక స్థాయిలో అభ్యసనా సామర్థ్యాలు పెంపుకై పిల్లలు చదవడం రాయడం సంబంధించి కృత్రిమ మేధా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమం పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేసి ఈ ల్యాబ్ లో కుత్రిమ మేధా సాఫ్ట్వేర్ను పొందుపరిచి విద్యార్థిని, విద్యార్థులు చదవడం రాయడం ఇటువంటి సామర్థ్యాలు పెంపొందించుటకై విద్యాశాఖ కార్యదర్శి యోగితా రానా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. కృత్రిమ మేధతో విద్యార్థులు ఎలా ఆలోచిస్తున్నారో అర్థం చేసుకోగలిగే లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ను కూడా నిర్మించవచ్చని చెప్పారు. ఈ జూమ్ మీటింగ్లో పాల్గొన్న మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ కృత్రిమ మేధా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అమలు చేసే విధానం దీనికి కావలసిన వసతులు సమీకరించుకుని జిల్లాలోని 06 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలైన తూప్రాన్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మనోరాబాద్ మండలం కాళ్ల కళ్ళు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నర్సాపూర్, నెంబర్ -02 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, హవేలీ ఘన్పూర్ మండలం బూరుగుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నిజాంపేట్ మండల్ పరిషత్ ప్రాథమిక పాఠశాల, మాసాయిపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేసిన ఆరు పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేసుకుని మానిటరింగ్ చేయడం జరుగుతుందని విద్యాశాఖ సెక్రెటరీ యోగితా రానా కు కలెక్టర్ వివరించారు.

# పెద్దగట్టు జాతర ప్రశాంతంగా ముగిసింది



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 21: దురాజుపల్లి పెద్దగట్టు శ్రీ.లింగమంతుల స్వామివారి జాతర ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగలేదని, ఎలాంటి అవాంచనీయ సంఘటలు, నేరాలు, ప్రమాదాలు జరగకుండా కృషి చేశామని అన్నారు. జాతరలో జిల్లా పోలీసు సిబ్బంది ముందస్తు ప్రణాళికతో పని చేశారని అభినందించారు. సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పి రవి, సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్, స్థానిక ఎస్ ఐ మహేశ్వర్ ప్రణాళిక ప్రకారం పని చేశారని అన్నారు. జిల్లా పోలీసు శాఖకు, జిల్లా యంత్రాంగానికి సహకరించిన భక్తులకు, ప్రజలకు, అధికారులకు, మీడియా ప్రతినిధులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి అతి పెద్ద జాతరకు పోలీసు బందోబస్తు చాల ముఖ్యమని ఎస్పి తెలిపారు. ఈ ప్రతిష్టాత్మకమైన జాతర నందు ప్రభుత్వం, పోలీసు ఉన్నతాదికారుల సూచనల ప్రకారం 2000 మంది పోలీసు సిబ్బందిచే మూడు విడతలుగా 24 గంటలు, ఐదు రోజుల పాటు బారి బందోబస్తు నిర్వహించామని అన్నారు. పోలీసు శాఖ ముందస్తు, ప్రత్యేక ప్రణాళికతో జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు, నేరాలు, ప్రమాదాలు జరగలేదని ఎస్పీ తెలిపారు. మఫ్టీ టీమ్స్, క్రైమ్ టీమ్స్, టెక్నికల్ టీమ్స్, కమ్యూనికేషన్ విభాగం, షి-టీమ్స్, స్పెషల్ పార్టిలు, డాగ్ స్క్వాడ్స్, బాంబ్ స్క్వాడ్స్ ప్రోటోకాల్ ప్రకారం ఈ బందోబస్త నందు విధులు నిర్వర్తించినారని, జాతర ప్రదేశంలో పోలీస్ కంట్రోల్ రూమ్ తో పాటు పోలీసు హెల్ప్ లైన్ సెంటర్స్ ఏర్పాటు చేసి భక్తులకు సేవలు అందించాం అన్నారు. జాతర ముగిసినందున జాతీయ రహదారి 65 పై వాహనాలు యదావిదిగా వెళ్తాయి, మళ్ళింపులు అన్ని పునరుద్ధరించడం జరిగినదని అన్నారు. వాహనదారులు వేగంగా వెళ్లకుండా నిదానంగా వెళ్ళాలని పత్రిక ప్రకటనలో కోరారు.

# శ్రీ సంతోషిమాత దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 21: అడిగిన వెంటనే కోర్కెలు తీర్చే ఆ బోలా శంకరుడు శ్రీ సత్య సాంబ శివ స్వామి వారి మహాశివరాత్రి వేడుకలు ఈనెల 24 నుండి 27 వరకు నాలుగు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు సంతోషిమాత దేవాలయం అధ్యక్ష, కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ తెలిపారు .శుక్రవారం సూర్యాపేట శ్రీ సంతోషిమాత దేవాలయ ఆధ్యాత్మిక గ్రంథాలయంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకల ప్రచార కరపత్రాన్ని కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవముగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం కూడా ఈ నెల 24 సోమవారం ఉదయం 10:15 నిమిషాలకు కలశ స్థాపనతో ప్రారంభమై ఉదయము, సాయంత్రం రుద్రహోమం ఈనెల 25 మంగళవారం ఉదయం, సాయంత్రం రుద్ర హోమం 26 బుధవారం మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారుజామున 6 గంటల నుండి 12 గంటల వరకు శ్రీ సత్య సాంబశివ స్వామి వారికి పంచామృతల తో అభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులే స్వయంగా స్వామివారి గర్భగుడిలోకి ప్రవేశించి వారి స్వస్థలతో అభిషేకం చేసుకోవచ్చని తెలిపారు. శివరాత్రి సందర్భంగా రుద్రహోమం , మారేడు దళ అర్చన, మహాలింగార్చన శివలింగాకృతిలో దీపోత్సవం, లింగోద్భవ కాల అభిషేకం, ఎదుర్కోళ్ళు, శివపార్వతుల కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు .ఈనెల 27 గురువారం ఉదయం 9 గంటలకు అన్నాభిషేకం, పూర్ణాహుతి నిర్వహించి అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మార్చి ఒకటి నుండి మూడు వరకు సంతోషిమాత దేవాలయంలో నూతన జీవధ్వజ పునర్ ప్రతిష్ట కార్యక్రమం కూడా అత్యంత వైభవముగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రతిష్ట కార్యక్రమానికి పుష్పగిరి పీఠాధిపతి అభినవోదండ విద్యా భారతి స్వామి కర కమలములచే ప్రతిష్టా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవారుల ఆశీస్సులు పొందాలని తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ,కమిటీ సభ్యులు కొత్త మల్లికార్జున్, తాళ్లపల్లి రామయ్య, బెలి దే అశోక్, బ్రాహ్మ0డ్లపల్లి మనోహర్ గుప్త, యామా వెంకటేశ్వర్లు, దేవరశెట్టి సోమయ్య, పూస నాగయ్య,భక్తులు బొమ్మిడి పద్మ, బచ్చు నీరజ, చాపల శైలజ, నిమ్మల రేణుక, ఓరుగంటి జగదీశ్వరి, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవలు ప్రజలకు అందించాలి



మెదక్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 21: డ్రగ్ స్టోర్ ద్వారా జిల్లాలో ఉన్న అన్ని ఆరోగ్య కేంద్రాలకు సకాలంలో మందులు సరఫరా జరుగుతుందని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని డ్రగ్ స్టోర్, మెదక్ ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా డ్రగ్ స్టోర్ ను పరిశీలించి , స్టోర్ ద్వారా ఏ ఏ మందులు సరఫరా అవుతున్నాయి , మందుల స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు.. మెదక్ ఏరియా ఆసుపత్రిలో వ్యాధి నిరోధక టీకాల నిలువ చేయు గదిని ప పరిశీలించారు, 18 సంవత్సరాల నిండిన వారికి కంటి పరీక్ష చేయు విధానాన్ని స్వయంగా రోగులను అడిగి తెలుసుకున్నారు, కలెక్టర్ స్వయంగా కంటి పరీక్ష చేయించుకుని ఆదర్శంగా నిలిచారు. అనంతరం ఫిజియోథెరపీ సెంటర్ సేవలను సంబంధిత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు.. డిప్యూటీ కార్యాలయాన్ని పరిశీలించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు, డెంటల్ విభాగాన్ని పరిశీలించి సమర్థ నిర్వహణకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వైద్య సేవలు ప్రణాళిక బద్ధంగా విస్తృత పరచాలని, అన్ని వ్యాధులకు సంబంధించిన మందులు నిల్వ ఉంచుకోవాలని, జిల్లా డ్రగ్ స్టోర్ ద్వారా అన్ని ఆరోగ్య కేంద్రాలకు మందులు సరఫరా జరుగుతుందని తెలిపారు, జిల్లాలోని అన్ని పీ హెచ్ సి లలో 100 శాతం ఇమ్యునైజేషన్ సేవాలందించాలన్నారు.. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలన్నారు. పీ హెచ్ సి లలో డెలివరీలను మెరుగుపరచాలని, ప్రభుత్వ డెలివరీలను పెంచడం ద్వారా సాధారణ ప్రసవాల శాతం పెంచేందుకు అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఓ శివదయాల్, డాక్టర్ శివరాం, యునైజేషన్ అధికారిని మాధురి, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ నవీన్, సంబంధిత వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అతివేగంగామే.. వృద్ధుడి మృతికి కారణం

మిర్యాలగూడ, యదార్థవాది, పిబ్రవరి 21: మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడు చౌరస్తా వద్ద శుక్రవారం ఉదయం 11గంటలకు అతివేగంగా అజాగ్రత్తగా కంటైనర్ వాహనాలను ఢీకొని ధ్వంసం కాగా ఒక వృద్ధుడు మరణించాడు. మిర్యాలగూడలోని శరణ్య గ్రీన్ హోమ్ కి చెందిన పెట్నకోటి భరతయ్య (83) పని నిమిత్తం మిర్యాలగూడలో అద్దంకి - నార్కట్ పల్లి హైవే నందిపహాడ్ బైపాస్ జంక్షన్ వద్ద రోడ్డు దాటుతండగా గుంటూరు వైపు నుండి హైదరాబాద్ వైపు వెళ్లుతున్న ఒక కంటైనర్ నంబర్ ఎంహెచ్ 04 కెఎఫ్ 8358 లారి డ్రైవర్ తన వాహనాన్ని అతి వేగంగా, అతి అజాగ్రత్తగా నడిపి స్కూటినీ ఢీకొట్టగా భరతయ్య అక్కడే రోడ్డుపై పడి తలకు తీవ్ర రక్త గాయాలయి అక్కడే చనిపోయాడు. అదే సమయంలో కంటైనర్ డ్రైవర్ అదే స్పీడ్ లో అక్కడే ఉన్న ఒక ఆటోను, టీ స్టాల్ పక్కన ఆగి ఉన్న రెండు డిసిఎంలను ఢీకొట్టాడు. ఆటోలో ఉన్న డ్రైవర్ ధనుంజయకు స్వల్ప గాయాలయ్యాయి. రెండు డిసిఎంలు ధ్వంసమైనాయి. మృతుడి కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కంటైనర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మిర్యాలగూడ టూ టౌన్ టౌన్ ఎస్ఐ బొలిశెట్టి రాంబాబు తెలిపారు.

# మోసం చేసిన వ్యక్తికి రిమాండ్..

వేములవాడ, యదార్థవాది, ఫిబ్రవరి 21: షాత్రాజుపల్లికి చెందినటువంటి పొన్నాల కనుకయ్య, మొగిలి రామస్వామి అను వ్యక్తులను ఖతార్ దేశానికి వర్క్ వీసా మీద పంపిస్తానని హుమాయున్ నగర్ హైదరాబాద్ కి చెందిన షేక్ షాజహాన్ బేగం ఏ షేక్ ఫాతిమా అనునామె మాయ మాటలు చెప్పి వారిని నమ్మించి ఒక్కొక్కరివద్ద వద్ద రూ. 1,15,000/- రూపాయలు తీసుకుని వారిని వర్క్ వీసా పై పంపించకుండా మరియు వారి డబ్బులు కూడా తిరిగి ఇవ్వకుండా మోసం చేసి%శీ%ది. ఈమె ఇలాగే వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో, కరీంనగర్ జిల్లాకు చెందిన వారిని మరి కొంతమందిని కూడా ఇలాగే మోసం చేసిందని తెలిసింది. బాధితుల నుండి ఫిర్యాదు తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. ఇంకా ఎవరైనా ఈమె ద్వారా మోసపోయినటువంటి బాధితులు ఉంటే వేములవాడ టౌన్ పోలీస్ వారిని సంప్రదించగలరని వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ బి వీరప్రసాద్ తెలిపారు.



# వారెవ్వా హైడ్రా..!

## విమర్శల నుంచి ప్రసంశలవైపుగా పయనం!

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి21: హైదరాబాద్‌లో దశాబ్దాల చరిత్ర కలిగిన చెరువులను ఆక్రమణ కోరల నుంచి రక్షించే మహా సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా యాక్షన్ మొదలైన తొలిరోజుల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఎంతలా అంటే హైడ్రా హైస్పీడ్ యాక్షన్ ఏకంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవ్వడమే కాదు, ప్రతిపక్షాలకు పోరాట అస్త్రాలను ఇచ్చింది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ నేతృత్వంలో మొదటి నుంచి వేసిన ప్రతీ అడుగూ వివాదమే అయింది. ప్రతీ కూల్చివేతలో రాజకీయ రాద్ధాంతమే జరిగింది. నాగార్జున ఎన్‌కన్వెషన్ మొదలు బడా బాబుల భవంతులు, పేరు మోసిన నిర్మాణాల వరకూ ఎవర్నీ వదల్లేదు హైడ్రా. మీడియా ఉతికి ఆరేసినా, ప్రతిపక్షాలు ఏకిపారేసినా.. డోన్ట్ కేర్ అంటూ హైస్పీడ్ బుల్డోజర్‌లా దూసుకెళ్లింది. హైడ్రాకు హైకోర్టు బ్రేక్‌లు వేసింది. సెలవురోజుల్లో కూల్చివేతలు ఎందుకంటూ నిలదీసింది. నలువైపుల నుంచి వచ్చిన విమర్సలు ప్రభుత్వంపై పెరుగుతున్న ఒత్తిడి కారణంగా హైడ్రా స్పీడ్ తగ్గింది. వ్యూహం మారింది. ఇప్పుడు ఆచి తూచి అడుగులేస్తూ యాక్షన్‌లోకి దిగుతోంది. హైడ్రా కూల్చివేతల వల్ల ఎంతో మంది ఇళ్లు కోల్పోయారు. భారీ భవనాలు పేకమేడల్లా కూలిపోయాయి. ఇంత జరుగుతున్నా హైడ్రా తొలిగించేందుకు రెడీ అయింది. అలా బుల్డోజర్లు భూమిని తాకగానే గంగమ్మ ఉబికి వచ్చింది. ఇన్నాళ్లు నన్ను మింగిన ఆక్రమణలు, కబ్జా తిమింగలాల నుంచి రక్షించడానికే వచ్చావా హైడ్రా అంటూ ఆనందంతో పరవళ్లు తొక్కింది. ఇక్కడ చెరువు లేదు అన్నవాళ్ల నోళు మూయించేలా బతుకమ్మకుంటలో దాగిన నిజం వెలుగులోకి వచ్చింది. తొలిరోజుల్లో హైడ్రా అయితే చెరువు ఆక్రమించి కట్టిన ఇళ్లు కూల్చివేసి 16 ఎకరాల చెరువును వెలుగులోకి తెచ్చేది కానీ మారిన హైడ్రా అలాంటి సాహసం చేయలేదు. మిగలిన 5 ఎకరాలు బాగుచేసి చెరువును సుందరీకరణ చేసే పనిలో నిమగ్నమైంది. ఈ బతుకమ్మ కుంట చెరువు వద్ద ఉబికి వచ్చిన నీరు అనేక ప్రశ్నలకు సమధానం మాత్రమే కాదు... హైడ్రాను తిట్టిపోస్తున్న గొంతుకులకు ఆనకట్ట కట్టింది. హైడ్రా అన్ని చెరువులను రక్షిస్తే, పాతాళంలో దాగిన భూగర్భ జలాలు పైకి ఉబికి కుంటలు, చెరుల కొత్త జీవం పోసుకుంటే ఓసారి ఊహించండి. భారీ వర్షాలకు ముంపు అనే మాట కనుచూపుమేరలో వినపడుదు. తాగునీటి సమస్యకు సైతం పరిష్కారం చూపడమేకాదు, భావి తరాలకు బంగారు భవిష్యత్ ఇవ్వొచ్చు. ఇదే కదా హైడ్రా చెప్పింది అని కొందరు అభిప్రాయపడుతున్నారు. అదేకదా ఇప్పుడు బతుకమ్మ కుంటతో రుజువైందని అంటున్నారు. అందుకే విమర్శించిన గొంతులు సైతం ఇప్పుడు వారెవ్వా హైడ్రా అంటున్నాయి.



తాండూర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి21: ఆస్తి పన్ను వసూలు వందశాతం సాధించేలా తగిన ప్రణాళికలు రూపొందించామని తాండూర్ గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. ఆస్తి పన్నుల వసూలు కోసం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో వినూత్న పద్ధతిలో డప్పు చాటింపు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇంటింటికీ వెళ్లి సిబ్బంది బకాయిలు వసూలు చేస్తున్నారన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పెండింగ్ బకాయిదారుల వివరాల జాబితాను రూపొందించేందుకు తగిన కార్యాచరణ సిద్ధం చేస్తున్నాం. మార్చి నెలాఖరు వరకు వంద శాతం పన్నులు వసూలు చేస్తాం. ప్రజలు సకాలంలో ఇంటి పన్ను చెల్లించి గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి అన్నారు. ఎంపీడీవో శ్రీనివాస్ తాండూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఇంటింటా తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇంటి పన్ను వసూలు కార్యక్రమంలో పాల్గొన్నారు ఇప్పటివరకు 48 శాతం ఇంటి పన్నులు వసూలు అయ్యాయని మార్చి చివరి నాటికి 100% లక్ష్యసాధన దిశగా సిబ్బందితో కలిసి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి దివాకర్, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొండ సురేఖ కు మహాశివరాత్రి ఆహ్వానం



వేములవాడ, యదార్థవాది, ఫిబ్రవరి 21: రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ కు రాజన్న ప్రసాదం,ఆశీర్వచనం అందజేసిన అర్చకులుతెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 25 నుంచి 27 వరకు ఎంతో వైభవోపేతంగా నిర్వహించే మహా శివరాత్రి జాతర వేడుకలకు రావాల్సిందిగా కోరుతూ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ కి, రెవిన్యూ ఇండోమెంట్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, సిఎం సలహాదారు శ్రీనివాస రాజు రిటైర్డ్,లా సెక్రెటరీ తిరుపతి రెడ్డి ,ఆలయ ఈఓ కె.వినోద్ ,ఆలయ అర్చకులు, మహాశివరాత్రి ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## మీసేవా కేంద్రాల్లో అధిక రుసుము వసూల్ చేస్తే చర్యలు

జయశంకర్ / భూపాలపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి21: మీ సేవా కేంద్రాల సేవలకు నిర్దేశించిన రుసుము కంటే అదనంగా తీసుకుంటే చర్యలు తీసుకుంటామని ఈడీఎం శ్రీకాంత్ తెలిపారు. శుక్రవారం మొగుల్లపల్లి, చిట్యాల మండల కేంద్రాలలో మీ సేవ కేంద్రాలని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సేవల అందుబాటు, ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు. ప్రజలు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే సంబంధిత అధికారులను సంప్రదించాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రజలకు అంతరాయం లేకుండా సేవలు అందించాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే మీ సేవా కేంద్రాల కర్తవ్యం తెలిపారు. మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు సంబంధించి ధరల పట్టిక ఏర్పాటు చేయాలని మిర్వహకులను ఆదేశించారు.

# రేషన్ కార్డుల పంపిణీనికి అధికారులు చర్యలు



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి21:తెలంగాణలో రేషన్ కార్డుల పంపిణీనికి అధికారులు చర్యలు చేపట్టారు. ఒకట్రెండు రోజుల్లో కీలక నిర్ణయం కూడా రానుంది. ఇప్పటికే కార్డు ఎలా ఉండాలనే విషయంపై ప్రభుత్వం ఓ క్లారిటీకి వచ్చినట్టు సమాచారం. డిజైన్‌ను ఓకే చేశారని టాక్ నడుస్తోంది. బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నట్టు ప్రధానమంత్రి ఫొటో మాత్రం పెట్టలేదని సమాచారం. చివరి నిమిషంలో ఏదైనా నిర్ణయం తీసుకుంటే తప్ప ప్రస్తుతానికి మాత్రం మోదీ ఫొటో లేకుండా కేవలం రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫొటోలు మాత్రమే ఉన్నట్టు తెలుస్తోంది. దీనిపై బీజేపీ నేతలు ఎలా ఫైట్ చేస్తారో అన్న ఆసక్తి నెలకొంది. కార్డును కూడా చాలా భిన్నంగా డిజైన్ చేసినట్టు చెబుతున్నారు. గతంలో చేసినట్టు పెద్దగా చేయకుండా చిన్న ఏటీఎం కార్డులా డిజైన్ చేశారని అంటున్నారు. అందులోనే అందరి పేర్లు వచ్చేలా అని వివరాలు ఉండేలా స్మార్ట్ కార్డు మాదిరిగా ఉంటుంది. దీనిపై ఓ క్యూఆర్ కోడ్ కూడా ఉంటుందని బోగట్టా. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు. అందుకే లక్షల్లో జనం ఈ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు. అందరికీ ఒకేసారి కార్డులు ఇవ్వాలంటే సమయం పడుతుంది. స్మార్ట్ కార్డులు అయితే త్వరగా ఇవ్వొచ్చని ప్రభుత్వం భావిస్తోంది. దీంతోపాటు ఈ రేషన్ కార్డు వినియోగించుకొని మోసాలు చేసే వారికి చెక్ పెట్టాలని చూస్తోంది. నకిలీ బెడద లేకుండా, పక్కదారి పట్టకుండా తప్పు జరగకుండా ఈ స్మార్ట్ యూజ్ అవుతుందని అంచనా వేస్తోంది. వీటన్నింటికీ తోడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కీలక ముందడుగు వేశామని కూడా చెబుతోంది. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున ఆయా జిల్లాల్లో కాకుండా కోడ్ లేని జిల్లాల్లో పంపిణీనికి సిద్ధమవుతున్నారు. ప్రస్తుతానికి తెలంగాణలో కోడ్ లేని జిల్లాలు మూడే ఉన్నాయి. ఉమ్మడి హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమలులో లేదు. అందుకే ఆ జిల్లాల్లో రేషన్ కార్డుల పంపిణీకి అధికారులు సిద్ధమవుతున్నారు. మొదటి విడతలో ఒక్కో జిల్లాకు లక్ష కార్డులు పంపిణీ చేయబోతున్నారు. ఈ మేరకు ప్రింటింగ్ పనుల?లో అధికారులు బిజీగా ఉన్నట్టు తెలుస్తోంది. ఈ మూడు జిల్లాలు అయ్యేసరికి ఎన్నికల కోడ్ తొలగిపోతుందని ఆ తర్వాత మిగతా రాష్ట్రమంతటా కార్డులు పంపిణీ ముమ్మరం చేస్తామని చెబుతున్నారు. రేషన్ కార్డుల అప్లికేషన్లు, రద్దీ, పంపిణీపై ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో పౌరస రఫరాల అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. గ్రామసభలు, మీ సేవా కేంద్రాలు, కుల గణన ద్వారా వచ్చిన దరఖాస్తులను వీలైనంత త్వరగా ప్రోసెస్ చేయాలని చెప్పారు. ఎక్కడా డూప్లికేషన్‌కు అవకాశం లేకుండా జాప్యం జరగకుండా జాగ్రత్త పడాలన్నారు. అదే టైంలో అర్హులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వాళ్లు మరోసారి అప్లై చేయకుండా అవగాహన కల్పించాలని చెప్పారు.

జిల్లాకు లక్ష చొప్పున పంపిణీకి సిద్ధం: తెలంగాణలో త్వరలోనే రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ మొదలు కానుంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో పంపిణీ చేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో కొత్త కార్డులు ఇచ్చేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ముందుగా జిల్లాకు లక్ష కార్డులు చొప్పున పంపిణీ చేయనున్నారు. కొత్తగా రూపొందించి రేషన్ కార్డులు ఏటీఎం కార్డు మాదిరిగా ఉండబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. రేవంత్ రెడ్డి ఫొటోతో ఈ కార్డులు వస్తాయని అంటున్నారు. ఈ కార్డులు చాలా స్మార్ట్‌గా ఉంటుందని దానిపై ఓ క్యూఆర్ కోడ్ కూడా ముద్రిస్తారు. ఈ క్యూఆర్ కోడ్ వల్ల ఆ కార్డు వివరాలు వెంటనే తెలుసుకునే వీలుంటుందని అంటున్నారు. ఏటీఎం కార్డులా ఉంటే క్యారీ చేయడం సులభం అవుతుందని చెబుతున్నారు. జేబులో పెట్టుకొని క్యారీ చేయడానికి వీలు అవుతుందని వెల్లడించారు. త్వరగా చినిగిపోదని మన్నిక ఎక్కువగా ఉంటుందని అంటున్నారు. ఆ కార్డు వివరాలు త్వరగా తెలుసుకునేందుకు దానిపై క్యూఆర్ కోడ్ కలిగి ఉంటుమంది. ఈ కార్డులో ఎడమ వైపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫొటో ఉంటుంది. కుడివైపున పౌర సరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటో ఉంటుంది. మధ్యలో తెలంగాణకు చెందిన లోగో ఉంటుంది. ఇందులో ముందు వైపు కుటుంబ సభ్యులు వివరాలు ఉంటాయి. వారి పేర్లు, వయసు, పుట్టిన తేదీలు ఉంటాయి. అంతేకాకుండా దాని వెనుకాల లబ్ధిదారుడి పేరు చిరునామా, రేషన్ దుకాణం వివరాలు కూడా ముద్రిస్తారు. డీలర్ కాంటాక్ట్ నెంబర్, రేషన్ షాపు సమయాన్ని ముద్రిస్తారు. దీన్ని బయోమెట్రిక్‌తో అనుసంధానించనున్నారు. కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు అంశంపై రివ్యూచేశారు. గతంలో చాలా వేదికపై దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇస్తే ఇంకా ఎందుకు మీ సేవ కేంద్రాల వద్ద జనం ఎగబడుతున్నారని అధికారులను ప్రశ్నించారు. అప్లై చేసిన వాళ్లే పదే పదే చేస్తున్నారని అందుకే మీ సేవ కేంద్రాల వద్ద పరిస్థితి గందరగోళంగా ఉందని తెలిపారు. మీ సేవ కేంద్రాల వద్ద రద్దీ తగ్గించి ఇప్పటికే ఎంపిక చేసిన లబ్ధిదారులకు కార్డుల పంపిణీ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం కొన్ని జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వాటిని తప్పించాలని సూచిం చారు. కోడ్ అమలులో లేని జిల్లాల్లో పంపిణీ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే లబ్ధిదారుల ఎంపిక పూర్తైనం దున ఆయా గ్రామాలకి కూడా లిస్ట్‌లు వెళ్లిపోయాయి. ఆన్‌లైన్‌లో కూడా లిస్ట్‌లో పేర్లు చూసుకునే వెసులుబాటు కల్పించారు. ఒకసారి పంపిణీ ప్రక్రియ ప్రారంభమైతే... ఇంకా అర్హులు ఉంటే అప్లై చేసు కుంటారు. అప్పుడు ఇంత రద్దీ ఉండబోదని ప్రభుత్వం భావిస్తోంది.

# ఏపీలో హాట్ పాలిటిక్స్...

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి21: ఆంధ్రప్రదేశ్‌లో ఎండలతోపాటు రాజకీయం కూడా వేడెక్కింది. అసెంబ్లీకి ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నిస్తున్న ప్రభుత్వానికి జనంలో ఉంటూనే జగన్ మోహన్ రెడ్డి బదులిస్తున్నారు. ప్రశ్నలు సంధిస్తున్నారు. అటు నుంచి అధికార పార్టీ నేతలు కూడా ఘాటుగానే బదులిస్తున్నారు. మరోవైపు షర్మిల ఇద్దరిపై విరుచుకుపడుతున్నారు. మొత్తానికి ఆంధ్రప్రదేశ్ రాజకీయం మిర్చి మసాలగా మారింది. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి స్పీడ్ పెంచినట్టు కనిపిస్తున్నారు. మంగళవారం జైల్లో వంశీని పరామర్శించారు. బుధవారం గుంటూరు మిర్చియార్డ్‌కు వెళ్లారు. అక్కడ రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన... ఆంధ్రప్రదేశ్‌లో రైతులు సంతోషంగా లేరని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి న్యాయం జరగడం లేదని విమర్శించారు. ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో పంటలకు గిట్టుబాటు ధర రావడం లేదని ధ్వజమెత్తారు. వైయస్ఆర్‌సీపీ హయాంలో రైతులకోసం ప్రవేశపెట్టిన సంస్కరణలన్నీ కనపడకుండా పోయాయి. గ్రామాల్లో ఆర్బీకే వ్యవస్థ నిర్వీర్యం అయిపోయింది. మా ప్రభుత్వ హయాంలో ఇతర పంట కొనుగోళ్లకు రూ.7,000 కోట్లు ఖర్చు చేసి ప్రతి రైతునూ ఆదుకున్నాం. నేడు కల్తీ విత్తనాలు, ఎరువులు బ్లాక్‌లో కొనాల్సిన పరిస్థితి.? ఈకొత్తప్రభుత్వం వచ్చిన తర్వాత పెట్టుబడి సాయం రావడం లేదని, సున్నా వడ్డీకి రుణాలు ఇవ్వలేకపోయారని జగన్ మండిపడ్డారు. కల్తీ విత్తనాలు సరఫరా ప్రభుత్వమే చేస్తోందని ఆరోపించారు. మిర్చి రైతుల కష్టాలు చంద్రబాబుకు కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధర లేకపోవడంతో దళారులు ఇష్టారాజ్యంగా దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకుంటే రైతులకు అండగా వైసీపీ పోరుబాట పడుతుందన్నారు జగన్. టూర్ తర్వాత సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన జగన్ కూటమి ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలో మొన్నటి వరకు ధాన్యం రైతులు ఇబ్బంది పడ్డారని ఇప్పుడు మిర్చి రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. చంద్రబాబు వచ్చినప్పటి నుంచి రైతులను పట్టి పీడిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో క్వింటా ధర రూ.21-27 వేలు పలికిందని ఇప్పుడు రూ.8-11వేలకు పడిపోయిందన్నారు. ఈ ఏడాది తెగుళ్లు కారణంగా మిర్చి పంట దిగుబడి పడిపోయిందని ఎకరాకు పది క్వింటాళ్లకు మించి రాలేదన్నారు. కౌలు రైతు పరిస్థితి మరింత దయనీయంగా ఉందన్నారు. ముఖ్యంగా కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, కర్నూలు, అనంతపురం జిల్లా రైతులు మరిన్ని ఇబ్బందు పడతున్నారని ఆరోపించారు. పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి పట్టించుకోవడం లేదని జగన్ ఆరోపించారు. దీనిపై రివ్యూ కూడా చేయలేదన్నారు. రైతులకు సాయం చేయకపోగా తాము తీసుకొచ్చిన విప్లవాత్మక పథకాలు కూడా మూల పడేశారని ధ్వజమెత్తారు. జగన్ చేసిన ఆరోపణలపై ప్రభుత్వం ఘాటుగా రియాక్ట్ అయ్యింది. అధికారంలో ఉన్నప్పుడు కనీసం అడుగు బయట పెట్టని వ్యక్తి ఇప్పుడు ఏదో రాజకీయం చేయడానికి బయటకు వస్తున్నారని అన్నారు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు. జగన్ చేసిన కామెంట్స్ చూస్తుంటే మానసికస్థితి సరిగా లేదని అర్థమవుతుందని ధ్వజమెత్తారు. జగన్ చెప్పే అబద్ధాలు విన్న ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. జగన్‌కు పని లేకపోవడంతోనే ఇలాంటి విమర్శలు చేస్తున్నారని అన్నారు. వ్యవసాయం కోసం జగన్ చేసిందేంటని ప్రశ్నించారు. దీనికి తోడు భారీగా బకాయిలు పెట్టి వెళ్లిపోయారని మండిపడ్డారు. ఇద్దరీ ప్రజల పట్ల చిత్త శుద్ధి లేదని ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల ధ్వజమెత్తారు. ప్రభుత్వానికి ఎన్నికల హామీలు అమలు చేసి ప్రజలను ఆదుకోవడం తెలియడం లేదని ఆక్షేపించారు. అసెంబ్లీకి వెళ్లి ప్రభుత్వాన్ని నిలదీసే సత్తా జగన్‌కు లేదని మండిపడ్డారు.

# కాంగ్రెస్ నమ్మక ద్రోహానికి, బీజేపీ పోరాటాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలు

**- ఎల్ ఆర్ఎస్ పేరుతో రూ.50 వేల కోట్ల దోపిడీకి పథకం**
**- ఎల్ఆర్ఎస్ ఫ్రీ గా చేస్తామని డబ్బులు వసూలు చేస్తారా**
**- బర్త్, డెత్ రెగ్యులరైజేషన్ స్కీంలను కూడా ప్రవేశపెడతారేమో**
**- కేంద్ర బడ్జెట్ పై దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలి**
**- రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్**

పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి21: కాంగ్రెస్ నమ్మక ద్రోహానికి, బీజేపీ పోరాటాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన పెద్దపల్లి జిల్లా కేంద్రానికి రాగ స్థానిక నేతలు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి, ఇతర నాయకులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం పేరుతో కాంగ్రెస్ నేతలు రూ.50 వేల కోట్లు దండుకునేందుకు పథకం వేశారని, ఎల్ఆర్ఎస్ పేరిట పైసలు ఎవరూ చెల్లించొద్దని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాష్ట్ర ప్రజలకు ఉచితంగా భూములను క్రమబద్ధీకరిస్తామని గత ఎన్నికల్లో హామీలిచ్చిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు డబ్బులు ఎందుకు దండుకోవాలనుకుంటున్నారని ప్రశ్నించారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో నేటి సీఎం, నాటి పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్కలు మాట్లాడిన మాటల వీడియో క్లిప్పింగ్స్ ను బండి సంజయ్ మీడియాకు విడుదల చేశారు. ఇచ్చిన మాట మేరకు ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేయాల్సిందేనని, లేనిపక్షంలో ప్రభుత్వ మెడలు వంచుతామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతను, ఉద్యోగులను, ఉపాధ్యాయులను నిండా ముంచిందని, ఇచ్చిన హామీలేవీ అమలు చేయలేదన్నారు. డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ఎంబీఏ ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగులు పడుతున్న బాధలు వర్ణణాతీతమన్నారు. ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామని మాట తప్పారని 25 వేల ఉద్యోగాలకు నోటిఫికేన్ ఇచ్చి, వాటిలో ఇప్పటి వరకు ఒక్కటి కూడా భర్తీ చేయలేదన్నారు. నియామకాల భర్తీ ప్రక్రియ వివిధ దశల్లో కొనసాగుతోందని కానీ ఏకంగా 55 వేల పోస్టులను భర్తీ చేసినట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గు చేటన్నారు. ఈ పోస్టులన్నీ గత ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ల ఫలితమేనని, యువతకు నెలకు 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని మాట తప్పారన్నారు. 14 నెలల పాలనలో ఒక్కో నిరుద్యోగికి 56 వేల రూపాయలు కాంగ్రెస్ బాకీ పడిందన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లి%శీ%చకపోవడంతో 7,500 కోట్ల బకాయిలు పేరుకు పోయినాయని, దీనివల్ల విద్యాసంస్థల యాజమాన్యాలు ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు సకాలంలో జీతాలు ఇవ్వలేని దుస్థితి నెలకొందన్నారు. 15 శాతం కమీషన్ ఇస్తేనే ఫీజు రీయంబర్స్ మెంట్ బిల్లులు చెల్లిస్తామని కొందరు మంత్రులు చెబుతున్నారని, ఇంతకంటే దుర్మార్గం ఇంకేమైనా ఉందానని ప్రశ్నించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు తొలి పీఆర్సీ జాప్యంవల్ల 21 నెలల పాటు నష్టపోయారని, ఇప్పుడు రెండో పీఆర్సీని నేటికీ అమలు చేయకపోవడంవల్ల 20 నెలలుగా నష్టం జరుగుతూనే ఉన్నా కాంగ్రెస్ పట్టించుకోవడం లేదన్నారు. 317 జీవో తెచ్చి కేసీఆర్ ప్రభుత్వం చెట్టుకొకరిని పుట్టకొకరిని చేస్తే ఈ జీవోను సవరించి న్యాయం చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీల మీద కమిటీలు వేస్తూ కాలయాపన చేస్తున్నారే తప్ప పూర్తిస్థాయిలో అమలు చేసి చర్యలు తీసుకోలేదన్నారు. 5 డీఏలు పెండింగ్ లో పెట్టి, సరెండర్ లీవ్స్ ఎన్ క్యాష్ మెంట్ చేసుకునే అవకాశం లేదన్నారు. ఆఖరికి జీతం పైసల్లోంచి దాచుకున్న జీపీఎఫ్, గ్రాట్యుటీ పైసలు కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. పెండింగ్ డీఏలు, జీపీఎఫ్ బకాయిలు, మెడికల్ బిల్లులు, గ్రాట్యుటీ పెన్షన్ బకాయిలు మొత్తం కలిపితే ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం 8 వేల 200 కోట్లు బాకీ పడ్డది. గత ఏడాది 8 వేల మంది ఉద్యోగులు రిటైర్డ్ అయ్యారని, ఈ ఏడాది మరో 10 వేల మంది రిటైర్డ్ కాబోతున్నారని తెలిపారు. వీళ్ల రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్ చెల్లించాలంటే 11 వేల కోట్ల రూపాయలు కావాలని, ఇప్పటి వరకు ఒక్కరికి కూడా బెన్ ఫిట్స్ ఇయ్యలేదన్నారు. ఉద్యోగుల కు రెగ్యులర్ గా చెల్లించాల్సిన వివిధ రకాల బిల్లుల పైసలమీద కూడా కాంగ్రెసోళ్లు సీలింగ్ పరిమితి పెట్టిర్రన్నారు. నెలకు వెయ్యి కోట్లదాకా చెల్లించాల్సి ఉండగా 300 కోట్ల కంటే ఎక్కవ రిలీజ్ చేయొద్దని ఆదేశాలిచ్చింది నిజం కాదా అని అడిగారు. ఇదేందని అడిగితే పైసల్లేవని అంటున్నారని, నెలల తరబడి ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ బిల్లుల కోసం, రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్ కోసం, జీపీఎఫ్ లో దాచుకున్న సొమ్ము కోసం ఆర్థిక మంత్రి పేషీ చుట్టూ ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నా స్పందన లేదన్నారు. ఆ పైసలు రాక బిడ్డల పెళ్లిళ్లను వాయిదా వేసుకుంటున్నరని, కుటుంబాలు గడవక, చేయిచాచి అప్పులు అడగలేక లోలోన కుమిలి కుమిలిపోయి గుండె ఆగి చనిపోతున్నరని ఆవేదన చెందారు. హెల్త్ కార్డులు కూడా సక్కగ పనిచేయట్లేదని, మెడికల్ బిల్లులు ఇయ్యకుండా సతాయించడం, విద్యా వ్యవస్థ పరిస్థితి మరీ ఘోరంగా మారిందన్నారు. బడ్జెట్ లో 15 శాతం నిధులు విద్యారంగానికి జరుగుతోంది. బీసీ జాబితాలో ముస్లింలను ఎట్లా కలుపుతారు? 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇస్తామని చెబుతూ అందులో 10 శాతం ముస్లింలకు ఇస్తే... ఇక మిగిలేది 32 శాతమే. ముస్లిం రిజర్వేషన్లకు మేం బరాబర్ వ్యతిరేకం. ముస్లింలను కలిపి బీసీ బిల్లు పంపితే కేంద్రం నుండి మళ్లీ వెనక్కు పంపి తీరుతాం. ముస్లింలను తీసేసి 42 శాతం బిల్లు పంపితేనే కేంద్రాన్ని ఒప్పిస్తాం... బీసీ రిజర్వేషన్ల పేరుతో ప్రజలను మోసం చేసినందుకు కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో టెన్ జనపథ్, ఏఐసీసీ కార్యాలయం వద్ద, హైదరాబాద్ లో గాంధీ భవన్ వద్ద ధర్నా చేయాలి. మేం వాస్తవాలు మాట్లాడుతుంటే కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం జరిగిందని డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి దమ్ముంటే కేంద్ర బడ్జెట్, రాష్ట్ర బడ్జెట్ పై బహిరంగ చర్చకు రావాలన్నారు. ఈ బడ్జెట్ లో రాష్ట్రానికి 1.08 లక్షల కోట్లు ఇచ్చినం. లెక్కా పైసలతో సహా వివరించేందుకు నేనే వస్తా.... మీ బడ్జెట్ లో చేసిన మోసాలను కూడా వివరిస్తా... మీరూ రండి. ఎవరేం చేశారో ప్రజల ముందుంచుదామని సవాల్ చేశారు. గతేడాది రాష్ట్ర బడ్జెట్ లో ఇండ్ల నిర్మాణం కోసం కేటాయించిన 7 వేల కోట్ల సంగతి కూడా తేలుద్దామన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ ఆర్ఎస్ పేరుతో రూ.50 వేల కోట్లు దండుకునేందుకు సిద్ధమైందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్, సీతక్క తదితరులు చెప్పిందేమిటని, చేస్తున్నదేమిటని అడిగారు. ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా చేస్తాం. పైసలు తీసుకోం. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చేస్తాం... బీఆర్ఎస్ చేస్తానంటే చేయించుకోకండి"అని మీరు చెప్పింది నిజం కాదా? అని ఆధారాలు చూపించారు. ఆనాడు రేవంత్ రెడ్డి ఏమన్నడు.. బీఆర్ఎస్ పోయింది...ఎల్ ఆర్ఎస్ వచ్చింది. రేపు ఎంఆర్ఎస్ మ్యారేజ్ రెగ్యులరైజేషన్ స్కీం ను కూడా కేసీఆర్ తెస్తడని అనలేదా? మరి మీరు చేస్తుందేమిటి? ఎల్ఆర్ఎస్ తో పైసలు దండుకోవాలనుకుంటున్నారా? ఆ పైసలు చాలవని రేపు మనిషి పుట్టినా, చచ్చినా కూడా పైసలు కట్టాలని డెత్ రెగ్యులరైజేషన్ స్కీం, బర్త్ రెగ్యులరైజేషన్ స్కీం తెస్తారా ఘాటుగా స్పందించారు. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటేయబోయే పట్టభద్రులు, ఉద్యోగ, ఉపాధ్యాయులందరి నీ వేడుకుంటున్నానని, కాంగ్రెస్ నమ్మక ద్రోహానికి, బీజేపీ పోరాటాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలని, నయవంచనకు... ధర్మ రక్షణకు మధ్య జరుగుతున్న ఎన్నికలని ఈ ఎన్నికల్లో తీర్పు కోసం యావత్ రాష్ట్రం ఎదురు చూస్తోందని తెలిపారు. మీతోపాటు సామాన్య ప్రజలు కూడా మీ తీర్పు కోసం ఎదురు చూస్తున్నారని బీజేపీ బలపర్చిన అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని ఆయన కోరారు.

అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ పట్ట బద్రులు ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మద్దతుగా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారం చేస్తూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మన రామడుగు మండలం నుండి అత్యధిక మెజార్టీతో ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్ కార్యకర్తలు కోరారు. ఈ కార్యక్రమంలో రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ జవాజి హరీష్ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు వెన్న రాజమల్లయ్య మాజీ సర్పంచ్ కోల రమేష్ గోపాల్ రావు పేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మరవేణి తిరుపతి ముదిరాజ్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్ ఎల్లన్న నారాయణస్వామి లక్ష్మణ్ అజయ్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన

భద్రాద్రి/ కొత్తగూడెం, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి21: కొత్తగూడెం నియోజకవర్గంలో రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. త్రీ ఇంక్లైన్, లక్ష్మీదేవిపల్లి లో పలువురికి ముందస్తు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం పాల్వంచ మండల అధ్యక్షులు నూకల రంగారావు, కేసుపాక ప్రసాద్ కుటుంబాలను పరామర్శించి వారికి తమ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములుతో పాటుగా మాజీ జెడ్పి చైర్మన్ చంద్రశేఖర్, డీసీఎంఎస్ కొత్వాల శ్రీనివాస్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, తూము చౌదరి, నాగేంద్ర త్రివేది, యువజన భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ , ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు రజాక్ జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ నేతల అసంతృప్తిరాగం



అనంతపురం, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి21: మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఫస్ట్ టైమ్ ఇలాంటి స్టేట్మెంట్ ఇచ్చారు. చంద్రబాబు సతీమణి భువనేశ్వరి టార్గెట్గా తమ పార్టీ నేతలు చేసిన కామెంట్స్‌ను..టీడీపీ అస్త్రంగా మల్చుకుందని అన్నారు. చంద్రబాబు కంటతడి పెట్టుకోవడంతో ఆ ఇష్యూను సానుభూతిగా మల్చుకోవడంలో కూటమి సక్సెస్ అయిందని కేతిరెడ్డి చెప్పుకొచ్చారు.ఇక మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్ వేళ మరో నేత వాయిస్ రేజ్ చేశారు. ఏకంగా బ్లాసింగ్ కామెంట్స్ చేశారు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వాసుపల్లి గణేష్. తమ పార్టీ నేతలు ప్రత్యర్థులను వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం వల్లే గత ఎన్నికల్లో ఓడిపోయామంటున్న వాసుపల్లి..విజయసాయిరెడ్డి మాదిరిగా వల్లభనేని వంశీ, కొడాలి నాని కూడా పార్టీని వీడి వెళ్లిపోతే మంచిదన్నట్లుగా మాట్లాడారు. మాజీమంత్రి రోజా ఆచితూచి మాట్లాడితే బెటర్ అని సూచించారు.విజయసాయిరెడ్డి పార్టీని వీడటం శుభసూచకమన్న వాసుపల్లి..ఆయన ఇచ్చిన తప్పుడు సమాచారం వల్లే ఉత్తరాంధ్రలో పార్టీ ఓడిపోయిందంటున్నారు. పార్టీ కార్యకర్తల సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లాల్సిన సాయిరెడ్డి..పార్టీకి సమస్యగా మారారని గుర్తు చేస్తున్నారు. సాయిరెడ్డి జగన్‌ను మిస్ గైడ్ చేశారని చెప్పారు. సాయిరెడ్డి వల్లే రుషికొండ ప్యాలెస్ కట్టాల్సి వచ్చిందన్నారు.కొడాలి నాని, వంశీ పార్టీకి డేంజర్గా తయారయ్యారని ఫైర్ అయ్యారు. మాజీ మంత్రి రోజా ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదన్నారు. వ్యక్తిగతంగా ఎవరినీ టార్గెట్ చేయొద్దన్నారు వాసుపల్లి. 9 నెలలుగా కూటమి ప్రభుత్వాన్ని చూస్తున్నామని, ఎవరినీ వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం లేదని చెప్పుకొచ్చారు. వల్లభనేని వంశీ అరెస్టు సమయంలో వాసుపల్లి చేసిన కామెంట్లు వైరల్ అవుతున్నాయి. ఇలా వైసీపీ లీడర్లు..సొంత పార్టీ నేతలపై చేస్తున్న వ్యాఖ్యలు సంచలనంగా మారుతున్నాయి.ఒకరి తర్వాత మరో నేత..అసంతృప్తి గళం వినిపించడం వెనుక చాలా కారణాలు ఉన్నాయట. వ్యక్తిగతంగా గతంలో తమకు పార్టీలో అన్యాయం జరిగిందనుకున్న నేతలు..ఇప్పుడు విపక్షంలో అపోజిషన్ వాయిస్ వినిపిస్తున్నారట. ఇక ఎంత చెప్పినా వినలేదని..అందువల్లే నష్టపోయామని బాధ పడుతున్నవాళ్లు ఉన్నారట.మరికొందరు నేతలు మాత్రం సొంత పార్టీ నేతల తప్పిదాలను ఎత్తిచూపి..కూటమికి దగ్గరయ్యే ప్లాన్ చేస్తున్నారట. ఈ లిస్ట్‌లో కేతిరెడ్డి, వాసుపల్లి ఉన్నారన్న టాక్ వినిపిస్తోంది. కేతిరెడ్డి జనసేనలోకి వెళ్తారన్న టాక్ వినిపించింది. ఆయన సూటిగా, సుతిమెత్తగా, సున్నితంగా అపోజిషన్ వాయిస్ వినిపించడంతో..జంపింగ్‌కు దారి వెతుక్కుంటున్నారన్న ప్రచారం జరిగింది.వాసుపల్లి గణేష్ కూడా అదే లిస్ట్‌లో ఉన్నారట. వైసీపీలో చేరినప్పటి నుంచి వాసుపల్లికి అవమానాలే ఎదరయ్యాయట. విశాఖ సౌత్ నియోజకవర్గంలో మరో నేతను విజయసాయిరెడ్డి ప్రోత్సహిస్తున్నారని గతంలోనే ఆగ్రహం వ్యక్తం చేశారు వాసుపల్లి. సాయిరెడ్డి రాజీనామాపై వైసీపీ సాఫ్ట్‌గా మాట్లాడితే వాసుపల్లి మాత్రం వైలెంట్‌గా రియాక్ట్ అయ్యారు. ఆయన కూడా బీజేపీ తీర్థం పుచ్చుకుంటారని టాక్ నడుస్తుంది.ఇలా వైసీపీ నేతలు మేలుకొలుపు రాగం ఎత్తుకోవడం వెనుక ఏదో ఒక ప్లాన్ ఉందన్న చర్చ నడుస్తోంది. తాము కష్టపడి పనిచేసినా..అధినేతతో పాటు కొందరు నేతల తీరు వల్లే ఓడిపోయామని బాధ పడుతున్నవాళ్లు కొందరు ఉన్నారట. ఇక అపోజిషన్‌లో ఉండలేక.. అధికార కూటమి వైపు మొగ్గు చూపుతున్న లీడర్లు మరికొందరు.అందుకే వైసీపీ నేతలు సరికొత్త రాగం ఎత్తుకున్నారన్న టాక్ వినిపిస్తోంది. అయితే వల్లభనేని వంశీ అరెస్ట్ వేళ వాసుపల్లి చేసిన కామెంట్స్ అయితే కాక రేపుతున్నాయి. వంశీని వెనకేసుకొస్తూ వైసీపీ నేతలు స్టేట్‌మెంట్లు ఇస్తుంటే..అదే పార్టీకి చెందిన వాసుపల్లి మాత్రం స్ట్రాంగ్ వాయిస్ వినిపించడం హాట్ టాపిక్ అవుతోంది. ఇలా స్టేట్‌మెంట్లు ఇస్తున్న నేతలను వైసీపీ అధిష్టానం కంట్రోల్ చేస్తుందా..లేక లైట్ తీసుకుంటుందా అనేది వేచి చూడాలి

## బుర్ర శంకర్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన కేకే మహేందర్ రెడ్డి

రాజన్న /సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి21: సిరిసిల్ల పట్టణంలో సీనియర్ మాజీ కౌన్సిలర్, గ్రూప్ 1 సొసైటీ అధ్యక్షులు బుర్ర శంకర్ గౌడ్ ఇటీవలే స్వర్గస్తులైనారు. శుక్రవారం వారి నివాసంలో శంకర్ గౌడ్ కుటుంబాన్ని, అల్లుడు డాక్టర్ యాదగిరి ని సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్, యువజన నాయకులు గుండ్లపెల్లి గౌతమ్, బుర్ర రామచంద్రం, బుర్ర రామస్వామి, బుర్ర అంజయ్య, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలుగా బచ్చలకూరి సుగుణ

సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి21: నేరేడుచర్ల కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నేరేడుచర్ల పట్టణ అధ్యక్షురాలుగా బచ్చలకూరి సుగుణ నియమితులయ్యారు. హుజూర్నగర్ లోని పార్టీ కార్యాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలతో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి చేతుల మీదుగా తన నియామక ఉత్తర్వులను అందుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన తోటి మహిళలను చైతన్యపరచి పార్టీ సూచనలతో ముందుకెళ్తామన్నారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షులు అనురాధ మరియు పార్టీ మండల అధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి,పట్టణ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చులకూరి ప్రకాష్,మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ అలక సరిత సైదిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## సూర్యలంకకు పోటెత్తున్నారో.!

ఒంగోలు, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి21: నీటిని చూస్తే చిన్నపిల్లల నుంచి పెద్దల వరకూ పులకించిపోతారు. అందులోనూ బీచ్ లో గడపటమంటే ఏ మాత్రం వెనకాడరు. అలలు చూస్తే ఇక వయసు ఆగదు. ఆహ్లాదకరమైన వాతావరణం ఉన్న బీచ్ లకు వెళ్లి అక్కడే గంటల కొద్దీ గడిపే వారు ఎంతో మంది ఉన్నారు. దీని వల్ల టూరిజం అభివృద్ధి చెందుతుంది. బీచ్ లకు వెళ్లాలంటే గోవాకు వెళ్లాల్సిందే. అక్కడ అందుబాటులో బీచ్ లు ఉండటంతో పాటు అన్ని రకాల వసతులు, మనసుకు ఆహ్లాదకరమైన వాతావరణం వెరసి గోవాకు బీచ్ లే పెద్ద అస్సెట్ గా మారాయనడంలో సందేహం లేదు. విదేశీయుల నుంచి ఇతర రాష్ట్రాల పర్యాటకులతో గోవా బీచ్ లు ఎప్పుడూ సందడిగా మారుతుంటాయి. టూరిజంపై వచ్చే ఆదాయంతోనే గోవా ప్రభుత్వం నడుస్తుందనడంలో అతిశయోక్తి లేదు.అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా టూరిజం అభివృద్ధిలో భాగంగా బీచ్ లను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. అమరావతికి దగ్గరలోనే సహజ సిద్ధమైన సూర్యలంక బీచ్ ను ముస్తాబు చేస్తున్నారు. పర్యాటకుల కోసం మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు ఏపీ సర్కార్ సిద్ధమవుతుంది. రాజధాని అమరావతికి దగ్గరలో ఉన్న ఏకైక బీచ్ ఇదే కావడంతో దీనికి పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. నాలుగు కిలోమీటర్ల పొడవున సహజ సిద్ధమైన బీచ్ విస్తరించి ఉండటం సూర్యలంక బీచ్ ప్రత్యేకత. రాజధాని అమరావతికి కేవలం 70 నుంచి 80 కిలో మీటర్ల దూరంలోనే ఈ బీచ్ ఉండటంతో దానిని మరింత అభివృద్ధి చేస్తే పర్యాటకంగా లబ్ది చేకూరుతుందని భావిస్తున్నారు.ఇప్పటికే సూర్యలంక బీచ్ కు అనేక మంది పర్యాటకులు వచ్చిపోతున్నారు. అయితే తెలిసిన వాళ్లు మాత్రమే అక్కడికి వస్తుంటారు. కేవలం దగ్గర ప్రాంతాల వారు మాత్రమే ఇక్కడకు వచ్చి వెళుతున్నారు. సుదూర ప్రాంతాల నుంచి రావాలంటే ఇక్కడ సౌకర్యాలు లేకపోవడంతో పెద్దగా అభివృద్ధి చెందడం లేదు. దీంతో ఈ బీచ్ లో సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం నలభై లక్షలరూపాయలను వెచ్చించాలని నిర్ణయించింది. బాపట్ల సూర్యలంక బీచ్ అంటే అక్కడ ప్రకృతిసిద్ధమైన ఎన్నో మధురానుభూతులు లభించే అవకాశం ఉండటంతో పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. దీంతో పాటు అక్కడ డ్రెస్సింగ్ రూములు, మంచీనీటి పంపులు, మరుగుదొడ్ల నిర్మాణం వంటి మౌలిక సదుపాయాలను కల్పించనున్నారు. దీంతో సూర్యలంక బీచ్ కు మహర్దశ పట్టనుంది. మరిన్ని సౌకర్యాలు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారు. రోజుకు ఐదు వేల మంది పర్యాటకులు వస్తారన్న అంచనాతో సదుపాయలు కల్పిస్తున్నారు.

## Maulana Abul Kalam Azad

( పెండ్యాల రామ్ కుమార్, మంథని ) ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్. ఆయన అసలుపేరు 'మొహియుద్దీన్ అహ్మద్', 'అబుల్ కలాం' అనేది బిరుదు, 'ఆజాద్' కలంపేరు. ఆలియా బేగమ్, ఖైరుద్దీన్ అహమ్మద్ లకు 1888 నవంబరు 11 న మక్కాలో జన్మించాడు. ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 10 సంవత్సరాలపాటు జైలుశిక్ష అనుభవించాడు. భారత ప్రభుత్వంలో 11 సంవత్సరాలపాటు విద్యాశాఖామంత్రిగా పనిచేసాడు. ఆయన భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా పని చేశారు. నవంబర్ 11న ఆయన జన్మదినం సందర్భంగా మన దేశంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటారు. 1947 ఆగస్టు 15 నుండి అంటే స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి 1958 ఫిబ్రవరి 2 వరకు కేంద్ర విద్యా శాఖ మంత్రిగా సేవలు అందించారు. ఈయన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం ఈయనకు భారతరత్న అవార్డు సైతం ఇచ్చింది. అంతేకాదు ఈయన పేరిట పలు విద్యాసంస్థలు కూడా నెలకొల్పబడ్డాయి. అబుల్ కలాం మంత్రిగా ఉన్న సమయంలో ఢిల్లీలోని ప్రసిద్ధ జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం సహా భారతదేశం అంతటా వివిధ కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాలు స్థాపించబడ్డాయి. ఈయన సేవలకు గుర్తుగా 2008లో భారత ప్రభుత్వం ఆయన పుట్టినరోజును జాతీయ విద్యా దినోత్సవంగా నిర్ణయించింది. మౌలానా అబుల్ కలాం ఆజాద్ మక్కానగరంలో 1888 నవంబరు 11 న జన్మించాడు. అతని వంశస్థులు బాబర్ రోజుల్లో హేరాత్ (ఆఫ్ఘనిస్తాన్లో ఒక నగరం) కు చెందిన వారు. ఆజాద్ ముస్లిం పండితులు, లేదా మౌలానాల వంశం నుండి వచ్చాడు. అతని తల్లి ఒక అరబ్, షేక్ మహ్మద్ జహీర్ వత్రి, అతని తండ్రి మౌలానా ఖైరుద్దీన్ ఆఫ్ఘన్ మూలాల ఉన్న ఒక బెంగాలీ ముస్లిం. ఖైరుద్దీన్ సిపాయి తిరుగుబాటు

తండ్రి, పిదప ఉపాధ్యాయులు ఇంట్లోనే బోధించారు. ఆజాద్ మొదట అరబిక్, పెర్షియన్ నేర్చుకున్నాడు. తరువాత తత్వశాస్త్రం, రేఖాగణితం, గణితం, బీజగణితం అభ్యసించాడు. స్వీయ అధ్యయనం ద్వారా ఇంగ్లీష్, ప్రపంచ చరిత్ర, రాజకీయాలు నేర్చుకున్నాడు. ఆజాద్ మౌలానా అగుటకు కావలసిన మత శిక్షణ పొందాడు. అతను దివ్య ఖురాన్ పై భాష్యం వ్రాసాడు.. అతను జమాలుద్దీన్ ఆఫ్ఘనీ పాన్-ఇస్లామిక్ సిద్ధాంతాలలో, అలిగర్ సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ ఆలోచనలో ఆసక్తి చూపేవాడు. పాన్-ఇస్లామిక్ భావాలతో అతను ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, ఈజిప్ట్, సిరియా, టర్కీ సందర్శించాడు. ఇరాక్ లో అతను ఇరాన్ రాజ్యాంగ ప్రభుత్వ స్థాపనకు పోరాటం సల్పుతున్న నిర్వాసిత విప్లవ కారులను కలుసుకున్నాడు. ఈజిప్ట్ లో అతను షేక్ ముహమ్మద్ అబ్దుహ్, సయీద్ పాషా వంటి అరబ్ ప్రపంచంలోని ఇతర విప్లవకారులను కలుసుకున్నారు. అతను కాన్స్టాంటినోపుల్లో యంగ్ టర్క్స్ భావాలతో పరిచయం పెంచుకున్నాడు. ఈ పరిచయాలు అన్ని అతనిని ఒక జాతీయవాద విప్లవవాదిగా రూపాంతరం చెందించాయి. విదేశాల నుంచి తిరిగొచ్చిన అనంతరం ఆజాద్, బెంగాల్ కు చెందిన అరవింద ఘోష్, శ్రీ శ్యాం సుందర్ చక్రవర్తి వంటి ప్రముఖ విప్లవకారులను కలుసుకున్నారు, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు ఉద్యమాన్ని చేపట్టారు. విప్లవాత్మక చర్యలు బెంగాల్, బీహార్ లకు పరిమితం అగుట ఆజాద్ కు తెలిసి రెండు సంవత్సరాల లోపల, మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉత్తర భారతదేశం, బాంబే లాంటి ప్రాంతాలలో రహస్య విప్లవ కేంద్రాలు ఏర్పాటుచేసారు. ఆసమయంలో విప్లవ వాదులు ముస్లింల విప్లవ వ్యతిరేకులుగా భావించసాగారు ఎందుకంటే బ్రిటిష్ ప్రభుత్వం భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి వ్యతిరేకంగా ముస్లిం కమ్యూనిటీని ఉపయోగిస్తుందని భావించాడు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ తన సహచరులను ముస్లింల పట్ల వారి పగను పోగొట్టటానికి ప్రయత్నించాడు. 1912 లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూలో ' అల్ హిలాల్' వార పత్రిక ముస్లింల మధ్య విప్లవాత్మక

వేర్పాటువాద భావనల ప్రచారకునిగా "అల్- హిలాల్"ను భావిస్తింది. ప్రభుత్వం దానిని 1914 లో నిషేధించింది. ఆజాద్ భారతీయ జాతీయ వాదం, హిందూ -ముస్లిం ఐక్యత ఆధారంగా విప్లవాత్మక ఆలోచనలతో మరో పత్రికను "అల్ బలఘ్" ప్రారంభించారు. 1916 లో ప్రభుత్వం ఈ పత్రికను కూడా నిషేధించారు, రాంచిలో ఆజాద్ ను నిర్బంధించారు. ఆతరువాత మొదటి ప్రపంచ యుద్ధం 1920 తర్వాత విడుదల చేసారు. విడుదల తరువాత ఆజాద్ ఖిలాఫత్ ఉద్యమం ద్వారా ముస్లిం కమ్యూనిటీలో బ్రిటిష్ వ్యతిరేక భావాలు పెంచారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ గాంధీజీ ప్రారంభించిన "సహాయ నిరాకరణ" ఉద్యమం ను సమర్ధించి 1920 లో భారత జాతీయ కాంగ్రెస్ లో చేరాడు. ఇతడు ఢిల్లీ కాంగ్రెస్ ప్రత్యేక సెషన్ అధ్యక్షుడు గా (1923) ఎన్నికయ్యాడు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1940 (రాంగడ్) లో కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికయ్యాడు , 1946 వరకు ఆ పదవిలో ఉన్నాడు. అతను విభజనకు వ్యతిరేకి. విభజన అతని కలలను నాశనం చేసింది. హిందువులు , ముస్లింలు కలసి సహజీ వనం చేస్తున్న ఒక ఏకీకృత దేశం బద్దలు అగుట అతని కలను నాశనం చేసి అతనిని విపరీతంగా బాధించింది. మౌలానా ఆజాద్ గాంధీజీ ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని1930లో అరెస్టు అయ్యాడు. అతనిని ఒక సంవత్సరంన్నర పాటు మీరట్ జైల్లో ఉంచారు. ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్ర హం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 10 సంవత్సరాలపాటు జైలుశిక్ష అనుభవించాడు. 1958 ఫిబ్రవరి 22 న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ మరణించాడు. గాంధీజీ ఇతడిని భారత ప్లాటో అని, గాంధీ, నెహ్రూ ఇతడిని మౌలానా, మీర్-ఎ-కారవాన్ అని పిలిచేవాడు. భారత ప్రభుత్వం ఆయన మరణానంతరం 1992లో అతనికి భారతరత్న ఇచ్చి గౌరవించింది.

మండిపడ్డారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అయితే బీసీ ముస్లింలు ఏంటి అని, తొలగించాలని డిమాండ్ చేశారు. దానిని తొలగిస్తే బీసీ రిజర్వేషన్ల పెంపు విషయం ఆలోచిస్తామని తెలిపారు. ఇక తాజాగా రంజాన్ సందర్భంగా ముస్లిం ఉద్యోగులకు వెసులుబాటుపై బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి అవకాశం హిందువులకు ఎందుకు ఇవ్వరని ప్రశ్నిస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ సడలింపు విధానం మొదలు పెట్టింది. పదేళ్లు కొనసాగించింది. ఇప్పుడు కాంగ్రెస్ కూడా పాత ఉత్తర్వులనే ఇచ్చింది. వారు స్పెసిఫిక్‌గా ఆ సమయంలో ప్రార్థనలకు వెళ్లాలి కాబట్టి అవకాశం కల్పిస్తున్నారు. గతంలో ఎవరూ అభ్యంతరం తెలుపలేదు. కానీ ఈసారి బీజేపీ దీనిని తప్పుపడుతోంది. ప్రభుత్వం తీరుపై విమర్శలు చేస్తోంది. అలాంటి ఛాన్స ఇవ్వడం కరెక్ట్ కాందటున్నారు ఆ పార్టీ నేతలు. ముస్లింలకు అవకాశం ఇస్తే మీకేం ఇబ్బంది అంటున్నారని, హిందువులకు ఇవ్వలేదు కదా అంటున్నారు. ఇక్కడే అసలు రాజకీయం మొదలైంది. బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలకు అధికార కాంగ్రెస్ వివరణ ఇచ్చుకునే ప్రయత్నం చేస్తోంది. హిందువుల పండుగలకు కూడా అవసరమైనప్పుడు వెసులుబాటు ఇస్తున్నామని చెబుతోంది. అయినా బీజేపీ హిందువులకు ఇవ్వడం లేదని గట్టిగా వాయిస్ వినిపిస్తోంది. కాంగ్రెస్ ఎంపీ ఛామల కిరణ్‌కుమార్‌రెడ్డి వివరణ ఇవ్వడం ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. దీంతో చర్చను మరింత పెంచింది. అయితే కాంగ్రెస్ వివరణ ఇచ్చుకునే తీరు ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. ముస్లింలకు వెసులుబాటు కల్పించడం కొత్తేమీ కాదు. కానీ బీజేపీ నేతలు కలిసివచ్చే అవకాశాన్ని వినియోగించుకుంటున్నారు. వచ్చే ఎన్నికలనాటికి బీజేపీ కాంగ్రెస్ మధ్యే పోటీ ఉండాలని బీజేపీ భావిస్తోంది. అప్పటి వరకు బీఆర్ఎస్‌ను బలహీనపర్చాలని రెండు జాతీయ పార్టీలు పనిచేస్తున్నాయి. ఈ క్రమంలోనే రెండు పార్టీలు వీలు దొరికినప్పుడల్లా.. బీఆర్ఎస్‌ను టార్గెట్ చేస్తున్నాయి.

# 22 లక్షలకే టెస్లా కార్...



న్యూఢిల్లీ, యదార్ధవాది ప్రతినిధి, ఫిబ్రవరి21: దేశంలోని రెండు ప్రధాన నగరాల్లో ఇప్పటికే రిటైల్ అవుట్ లెట్ల కోసం స్థలాన్ని లీజుకు తీసుకున్న టెస్లా.. అక్కడి నుంచి అమ్మకాలను జరుపనుంది. ఏప్రిల్ నెలలో టెస్లా కంపెనీ భారత్ లో తన మె?దటి షోరూమ్ ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. అప్పుడే దాని తొలి ఎలక్ట్రిక్ కారు భారత్ లోకి రానున్నట్లు సమాచా రం. అసలు టెస్లా కారు అమెరికాలో ఎందుకు ఇంత ఫేమస్ అయిం దో చూద్దాం. భారత ప్రధాని మోడీ అమెరికా పర్యటనకు వెళ్లి వచ్చారు. ఆ సమయంలో ఆయన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ లతో భేటీ అయ్యారు. దీంతో భారత్ లోకి టెస్లా ఎంట్రీ ఖాయం అయినట్లు తెలుస్తోంది. ఇప్పటికే దేశంలోని వివిధ విభాగాల్లో ఆ కంపెనీలో పని చేసేందుకు ఉద్యోగుల కోసం టెస్లా అన్వేషణ మొదలు పెట్టింది. అందుకు ఉద్యోగ ప్రకటనలను కూడా చేసింది. ప్రస్తుతం టెస్లా ఎప్పుడెప్పుడు భారత్ లోకి అడుగు పెడుతుందా అని చాలా మంది ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ నెల నుంచి కార్ల ప్రియులకు టెస్లా కార్లు అందుబాటులో ఉంటాయని కంపెనీ ప్రకటించింది. దేశంలోని రెండు ప్రధాన నగరాల్లో ఇప్పటికే రిటైల్ అవుట్ లెట్ల కోసం స్థలాన్ని లీజుకు తీసుకున్న టెస్లా.. అక్కడి నుంచి అమ్మకాలను జరుపనుంది. ఏప్రిల్ నెలలో టెస్లా కంపెనీ భారత్ లో తన మె?దటి షోరూమ్ ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. అప్పుడే దాని తొలి ఎలక్ట్రిక్ కారు భారత్ లోకి రానున్నట్లు సమాచారం. అసలు టెస్లా కారు అమెరికాలో ఎందుకు ఇంత ఫేమస్ అయిందో చూద్దాం. టెస్లా కంపెనీ తన కార్ల ఆవిష్కరణ, అద్భుతమైన పనితీరు, పర్యావరణానికి హాని తలపెట్టకుండా ఉండడం, అత్యాధునిక డిజైన్, ఫీచర్ల కారణంగా అమెరికాలో ప్రజాదరణ పొందింది. దాంతో పాటు అక్కడి ప్రభుత్వం అందజేస్తున్నప్రోత్సాహకాలు, విస్తృతమైన సూపర్ చార్జర్ నెట్‌వర్క్ ల కారణంగా టెస్లా కార్లు కొనుగోలుదారులను ఆకర్షించాయి. కంపెనీ యజమాని అయిన ఎలోన్ మస్క్ తరచూ సోషల్ మీడియా ద్వారా టెస్లా కంపెనీ కార్ల గురించి ఇన్ఫర్మేషన్ ఇస్తూనే ఉంటాడు. దీంతో జనాల్లో ఎప్పుడూ ఈ కారు గురించిన చర్చలు నడుస్తూనే ఉంటాయి. వాస్తానికి కొన్నేళ్లుగా భారత్ మార్కెట్లో తమ వాహనాలను అమ్మాలని టెస్లా చూస్తుంది. ఎట్టకేలను కంపెనీ నిరీక్షణకు తెరపడింది. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ నుంచి దేశంలో టెస్లా కార్లు అందుబాటులోకి రాబోతున్నాయి. అయితే.. ప్రస్తుతానికి దేశీయంగా ఉత్పత్తి ప్లాంట్లను నిర్మించడం, ఇక్కడే ఉపాధి అవకాశాలను పెంచడం వంటి కండీషన్లను పక్కనపెట్టి.. బెర్లిన్ ప్లాంట్ నుంచి ఉత్పత్తి అయిన వాహనాలను దేశంలో కంపెనీ విక్రయించనుంది. ఇందుకోసం ప్రధాన నగరాలైన ఢిల్లీ, ముంబైలలో షోరూంలను ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ముంబైలోని బీకేసీ బిజినెస్ డిస్ట్రిక్ట్, ఢిల్లీలోని ఏరోసిటీలో షోరూమ్ లను ఏర్పాటు చేయనుంది టెస్లాటెస్లా తన కార్ల కోసం చాలా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ వాడుతుంది. ఈ కార్లు ఒక్క సారి ఫుల్ చార్జీ చేస్తే ఎక్కువ దూరం ప్రయాణించగలవు. ఎలక్ట్రిక్ కార్లు కావడంతో పర్యావరణానికి కూడా హాని కలిగించవు. దీంతో పాటు కంపెనీ లాంగ్-రేంజ్ బ్యాటరీలు, సూపర్ చార్జర్ నెట్‌వర్క్‌లు, డ్రైవర్- ఫ్రెండ్లీ సిస్టమ్ ఏర్పాటు చేసింది. ఇవన్నీ ఉండడం వల్లే టెస్లా కార్లకు అంత క్రేజ్ ఏర్పడింది. సాధారణంగా భారత్ లో జనాభా ఎక్కువ అన్న సంగతి తెలిసిందే. అందుకే ఇతర దేశాలతో పోలిస్తే ఇక్కడ మార్కెట్ విస్తృతంగా ఉంటుంది. పైగా ఇక్కడ మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఉంటారు. అలాంటి వారిని టార్గెట్ గా తీసుకుని టెస్లా తన కార్లను ఇక్కడ ప్రవేశ పెట్టాలని భావిస్తోంది. అందుకే వారందరికీ అందుబాటు ధరల్లో ఉండే విధంగా కేవలం రూ. 22లక్షలకే టెస్లా కార్లను అందించాలని కంపెనీ ప్రణాళికలను రచిస్తుంది. ఇంకా అంత కంటే తక్కువ ధరకైనా ఇచ్చి మార్కెట్లో తనసత్తా చాటాలని భావిస్తుంది. అదే నిజం అయితే ప్రస్తుతం మార్కెట్ ను ఏలుతున్న కంపెనీలు తీవ్ర నష్టాలను ఎదుర్కోవాల్సిందే.

# ధర్మల్ ప్లాంట్ కోసం1944 ఎకరాలు

## గిరిజన భూములూ సేకరణ



శ్రీకాకుళం, యదార్ధవాది ప్రతినిధి, ఫిబ్రవరి21: శ్రీకాకుళం జిల్లా బూర్జ-సరుబుజ్జిలి ప్రాంతంలో ప్రతిపాదిత థర్మల్ పవర్ ప్లాంట్ కోసం భూ సేకరణకు స్కెచ్ సిద్ధమైంది. 1,944.12 ఎకరాలు అవసరమని అధికారులు గుర్తించారు. స్థల పరిశీలనను జెన్‌కో అధికారులు మూడు పర్యాయాలు ఆ ప్రాంతంలో ఇప్పటికే పర్యటించారు. తొలుత ఈ ఏడాది జనవరి 20న బూర్జ, సరుబుజ్జిలి ప్రాంతాల్లోని పలు గ్రామాల్లోని భూములను పరిశీలించారు. రెండోసారి జనవరి 22న వెన్నెలవలసలోని మినీ రిజర్వాయర్‌ను పరిశీలించారు. తర్వాత ఈ నెల 16న సరుబుజ్జిలి మండలం చిగురువలస పంచాయతీ శ్రీరామపురంలో పర్యటించారు. థర్మల్ పవర్ ప్లాంట్‌పై డిపిఆర్‌ను సిద్ధం చేసే పనిలో జెన్‌కో అధికారులు ఉన్నట్లు తెలుస్తోంది. ఈలోగా అధికారు లు పవర్ ప్లాంట్ నిర్మాణం కావాల్సిన భూములపై కసరత్తు ప్రారంభించారు. ఏ గ్రామంలో ఎంతమేర భూమి కావాల్సి ఉందో స్కెచ్ సిద్ధం చేశారు. బూర్జ-సరుబుజ్జిలి ప్రాంతంలో 3,200 మెగావాట్ల సామర్థ్యంగల థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇందుకు బూర్జ మండలంలో 1399.99 ఎకరాలు, సరుబుజ్జిలి మండలంలో 544.13 ఎకరాలు అవసరమని అధికారులు గుర్తించారు. వీటిలో బూర్జ మండలం అప్పలపేట, నరేంద్రపురం, గోపిదేవిపేట, సోమదేవవలస, తిమడాం, జెవి పురం, అడ్డూరిపేట, జగన్నాథపురం, బొడ్లపాడు గ్రామాలు, సరుబుజ్జిలి మండలంలో శ్రీరామవలస, వెన్నెలవలస చిగురువలస, లక్ష్మీపురం గ్రామాలు ఉన్నాయి. బూర్జ మండలానికి సంబంధించి 149.07 ఎకరాల ప్రభుత్వ భూమి, 489.16 ఎకరాల జిరాయతీ భూమి ఉంది. వీటితోపాటు 566.27 ఎకరాల డి-పట్టా భూములు, రహదారులు, ఇతర నిర్మాణాలకు సంబంధించి 102.38 ఎకరాలు ఉన్నట్లు గుర్తించారు. సరుబుజ్జిలి మండలం శ్రీరామవలసలో 75.95 ఎకరాలు, వెన్నెలవలసలో 349.74 ఎకరాలు, చిగురువలసలో 45.53 ఎకరాలు, లక్ష్మీపురంలో 72.94 ఎకరాలను గుర్తించారు.

ప్లాంట్ నిర్మాణానికి గిరిజన భూములు: గిరిజన గ్రామాలకు నష్టం వాటిల్లిందని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్, అధికారులు చెప్తున్నా%ొ%ఆ గ్రామాల్లో సైతం భూములను సేకరిస్తున్నట్లు భూసేకరణ స్కెచ్ ద్వారా తేటతెల్లమవుతోంది. బూర్జ మండలంలో పూర్తిగా గిరిజనులే ఆవాసముండే సోమిదేవవలసలో 100.91 ఎకరాల భూమిని సేకరించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. అడ్డూరిపేటలోనూ గిరిజనులే ఉంటున్నారు. ఇక్కడా 17.74 ఎకరాలను సేకరిస్తున్నారు. సరుబుజ్జిలి మండలం శ్రీరామవలస గిరిజన గ్రామంలో 75.95 ఎకరాలు, వెన్నెలవలసలో 349.74 ఎకరాల భూమిని సేకరిస్తున్నారు.

ఆగిన క్రయవిక్రయాలు: బూర్జ-సరుబుజ్జిలి ప్రాంతాల్లో పవర్ ప్లాంట్ వస్తుందన్న ప్రచారంతో అక్కడ భూముల క్రయవిక్రయాలు ఆగిపోయాయి. అప్పులు, శుభకార్యాల కోసం భూములు అమ్ముకునేందుకు కొందరు రైతులు ప్రయత్నిస్తున్నా కొనేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. మరోవైపు పొలాల్లో మట్టి వేసి ఎత్తు చేసుకునే పనులనూ రైతులు ఆపేశారు.

# కాంగ్రెస్ పార్టీతోనే పట్టభద్రులకు న్యాయం

**-నిరుద్యోగులను పట్టభద్రులను మోసం చేస్తున్న బిజెపి పార్టీ**

**-యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ ఎన్నికల చొప్పదండి నియోజకవర్గ ఇన్చార్జ్ అలవాల కార్తీక్**




చొప్పదండి, యదార్ధవాది ప్రతినిధి, ఫిబ్రవరి21: కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధురానగర్ లోని ప్రజా కార్యాలయంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జీ అలువాల కార్తీక్ శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే పట్టభద్రులకు న్యాయం జరుగుతుంది ల్,పట్టభద్రుల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. నిరుద్యోగులను పట్టభద్రులను మోసం చేస్తున్న బిజెపి పార్టీకి ఓటు వేస్తే బూడిదలో పోసిన మీరే అవుతుందని తెలిపారు. గత 15 ఏళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ పట్టపద్రులను ఏ విధంగా మోసం చేస్తుందో ప్రజలందరికీ తెలుసునని చెప్పారు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చి కష్టాలను ఎదుర్కొని, విద్యా సంస్థలను స్థాపించి వేలాదిమంది విద్యార్థులకు ఉన్నత విద్యను అందించిన వ్యక్తి వూట్కూరు నరేందర్ రెడ్డి అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి కి పట్టభద్రుడు నిరుద్యోగుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉందని తెలిపారు. పట్టభద్రుడు ఊట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నరేందర్ రెడ్డి గెలుపు కోసం యువజన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇంటింటికి వెళ్లి పట్టభద్రులను కలుసుకొని నరేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్, చొప్పదండి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వొడ్నాల యగ్నేష్,, గోల్కొండ రాజు, ఆముదాల రోహిత్ రెడ్డి, అనుపురం పరశురాం, నేరెల్ల సతీష్ రెడ్డి, నల్లల అఖిల్, రోండ్ల అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందించిన, వి.ఎస్.ఎస్.ఎస్.



గోదావరిఖని, యదార్ధవాది ప్రతినిధి, ఫిబ్రవరి21: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని,10 డివిజన్ రాంనగర్ లో నివాసం ఉంటున్న తిరుపతి కృష్ణ ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నాడు, ఆ పిల్లలు చదువుకునే పుస్తకాలు తీసుకెళ్లడానికి స్కూల్ బ్యాగ్ లేకపోవడంతో, కృష్ణ వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్, సురభి శ్రీధర్ ను సంప్రదించగా, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, మంచిర్యాల జిల్లా వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు వేముల రమేష్ సహకారంతో ఇద్దరు పిల్లలకు స్కూల్ బ్యాగ్ లను, చిన్నారి సహస్ర చేతుల మీదుగా అందించడం జరిగింది. అనంతరం సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ మాట్లాడారు. గోదావరి ఖని రాం నగర్ ప్రాంతానికి చెందిన తిరుపతి కృష్ణ కొద్ది కాలంగా అనారోగ్యం తో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని. తమ పిల్లలు చదువుకునే పుస్తకాలను తీసుకువెళ్లడానికి స్కూల్ బ్యాగ్ లేకపోవడంతో తమ సంస్థకు తెలపడం జరిగిందని తెలిపారు. తమ సంస్థ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రమేష్ సహకారంతో పిల్లలకు స్కూల్ బ్యాగ్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు ముందు ముందు ఆ కుటుంబానికి అండగా ఉండడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ బాధ్యులు ఉల్లంగుల రమేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## అంజనాదేవికి ఏమీ కాలేదు



### సోషల్ మీడియా వార్తలపై చిరుటీమ్ స్పందన

మెగాస్టార్ చిరంజీవి తల్లి అంజనాదేవి అస్వస్థతకు గురైయినట్లు ఉదయం నుంచి సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అయ్యాయి. శుక్రవారం తెల్లవారుజామున అంజనాదేవి అస్వస్థతకు గురవడంతో కుటుంబసభ్యులు నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించినట్లు.. వైద్యులు ప్రస్తుతం అంజనమ్మకి చికిత్స అందిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలపై చిరంజీవి టీమ్ తాజాగా స్పందించి స్పష్టత ఇచ్చింది. అంజనాదేవి అస్వస్థతకు గురైయినట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని తెలిపింది. రెగ్యులర్ చెకప్‌లో భాగంగానే గత వారం అంజనమ్మను ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు తెలిపింది. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం బాగానే ఉందని చిరంజీవి టీమ్ వెల్లడించింది.

# హరిహర వీరమల్లు నుంచి కొల్లగొట్టినాదిరో..పాట





పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'హరిహర వీరమల్లు' నుండి సెకండ్ సింగిల్ 'కొల్లగొట్టినాదిరో' ఫిబ్రవరి 24న విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా శుక్రవారం సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. కథానాయకుడు పవన్ కళ్యాణ్ తో పాటు కథానాయిక నిధి అగర్వాల్ పై ఈ పాటను నైట్ ఎఫెక్ట్స్ లో చిత్రీకరించారు. విశేషం ఏమంటే... ఇందులో అనసూయ భరద్వాజ్‌తో పాటు పూజిత పొన్నాడ కూడా స్పెషల్ అప్పీయరెన్స్ ఇచ్చింది. 'కోర కోర మీసాలతో, కొదమ కొదమ అడుగులతో... కొంటెకొంటె చణుకులతో, కొలిమి లాంటి మగటిమితో... సరసర వచ్చినాడు చిచ్చర పిడుగంటి వాడు' అంటూ సాగే ఈ పాటను చంద్రబోస్ రాశారు. దీనిని ఎం.ఎం. కీరవాణి స్వరపర్చగా, దీనిని మంగ్లీ , రాహుల్ సిప్లిగంజ్, రమ్య బెహరా, యామిని ఘంటసాల గానం చేశారు.ఏ.ఎం. రత్నం సమర్పణలో ఆయన సోదరుడు దయాకరరావు 'హరిహర వీరమల్లు' సినిమాను నిర్మిస్తున్నారు. రెండు భాగాలుగా ఇది విడుదల కాబోతోంది. తొలి భాగాన్ని మార్చి 28న విడుదల చేయబోతున్నారు. ఈ సినిమాకు క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. అయితే బాలెన్స్ ఉన్న చిత్రీకరణ ను పూర్తి చేసే బాధ్యతను ఎ.ఎం. రత్నం తనయుడు జ్యోతికృష్ణ భుజానికి కెత్తుకున్నాడు. పవన్ కళ్యాణ్ పాల్గొనగా నాలుగు రోజుల ఎ÷-లాష్ బ్యాక్ ఎపిసోడ్ ఒక్కటి ఇంకా చిత్రీకరించాల్సి ఉందని, అది మినహా మిగిలిన భాగానికి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ మొత్తం జరుగుతోందని తెలుస్తోంది. ఈ సినిమాలో ఇతర ప్రధాన పాత్రలను బాబీ డియోల్, నాజర్, సునీల్, రఘుబాబు, సుబ్బరాజు, నోరా ఫతేహి తదితరులు పోషించారు.

# ఓటిటిలోకి వస్తోన్న ఎమర్జెన్సీ




కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఎమ్జర్గ÷న్సీ'. పలుమార్లు వాయిదా పడుతూ వచ్చి చివరకు జనవరి 17న థియేటర్లలో విడుదలై బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందనలకే పరిమితమైంది. త్వరలో ఇది ఓటీటీ వేదికగా ప్రేక్షకులకు అందుబాటులో ఉండనుందని కంగన తాజాగా ప్రకటించారు. నెట్‌ఫ్లిక్స్ వేదికగా మార్చి 17 నుంచి ఇది స్ట్రీమింగ్ కానుందని తెలిపారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రాజకీయ జీవితాన్ని ఆధారంగా చేసుకొని 'ఎమర్జెన్సీ' చిత్రాన్ని రూపొందించారు. అత్యవసర పరిస్థితి ప్రకటించిన సందర్భాన్ని ఆధారంగా చేసుకొని దీనిని సిద్ధం చేశారు. ఇందిరాగాంధీగా కంగనా నటించగా.. జయప్రకాశ్ నారాయణ్ పాత్రలో అనుపమ్ ఖేర్, అటల్ బిహారీ వాజ్‌పేయీగా శ్రేయాస్ తల్పడే నటించారు. ఎన్నో అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. రూ. 60 కోట్లతో దీనిని రూపొందించగా.. రూ. 21 కోట్లు మాత్రమే ఈ సినిమా రాబట్టినట్లు అంచనా.

# మేనల్లుడు హీరోగా ధనుష్ దర్శకత్వం

## జాబిలమ్మ నీకు అంతకోపమా..బాగుందన్న నటి కీర్తి







హీరో ధనుష్ నల్లుడు పవిష్ నారాయణ్ నటుడిగా ఎంట్రీ ఇచ్చిన చిత్రం 'నిలవుకు ఎన్‌వేల్ ఎన్నడి కోబమ్' ధనుష్ దర్శకత్వంలో ఇది తెరకెక్కింది. అనిఖ సురేంద్రన్, ప్రియాప్రకాశ్ వారియర్, మాథ్యూ థామస్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. శుక్రవారం ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకువచ్చింది. తాజాగా దీనిని నటి కీర్తిసురేశ్ వీక్షించారు. ఈ సినిమా తనకెంతో నచ్చిందని సోషల్‌మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు. ధనుష్ వేకింగ్ స్టైల్‌ను ఆమె మెచ్చుకున్నారు. 'ఇప్పుడే ఈ చిత్రాన్ని వీక్షించాను. సినిమా చాలా కొత్తగా, చూడచక్కగా ఉంది. ధనుష్.. మీ డైరెక్షన్‌లో మరో విభిన్నమైన కథను సృష్టించారు. మీ మేకింగ్ స్టైల్ నాకెంతో నచ్చింది. ఇంతమంది నటీనటులను స్క్రీన్‌పై చూడటం ఎంతో సంతోషంగా ఉంది. పవిష్.. హావభావాలు, వాయిస్, యాక్షన్ ఇలా ప్రతి విషయంలో నువ్వు ధనుష్‌ని గుర్తుచేశావు. అద్భుతమైన చిత్రంతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టావు. మాథ్యూ థామస్.. నీ పాత్ర ప్రేక్షకులకు ఎంతగానో గుర్తుండి పోతుంది. ప్రియాంకా మోహన్.. నీ డ్యాన్స్ అదిరింది. టీమ్ అందరికీ అభినందనలు' అని ఆమె రాసుకొచ్చారు. ఇదే చిత్రం తెలుగులో 'జాబిలమ్మ నీకు అంత కోపమా' అనే పేరుతో విడుదలైంది. రొమాంటిక్ కామెడీ కథతో దీనిని సిద్ధం చేశారు. 'రాయన్' తర్వాత ధనుష్ దర్శకత్వం వహించిన చిత్రమిదే కావడంతో ప్రమోషన్స్ సమయంలోనే ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది.



# మణిరత్నం సినిమాలో ఛాన్స్ కొట్టేసిన నవీన్ పోలిశెట్టి

టాలీవుడ్ యువ కథానాయకుడు నవీన్ పోలిశెట్టి బంపరాఫర్ కొట్టినట్లు తెలుస్తుంది. తాజాగా ఆయన దిగ్గజ దర్శకుడు మణిరత్నంతో సినిమా చేయబోతున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, జాతి రత్నలు, మిస్ శెట్టి, మిస్టర్ పోలిశెట్టి సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు నవీన్. సినిమా సినిమాకు గ్యాప్ తీసుకునే నవీన్ ఇటీవల యాక్సిడెంట్ కావడంతో చేయికి గాయం అయ్యింది. దీంతో ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. అయితే నవీన్ ప్రస్తుతం చేస్తున్న చిత్రం అనగనగా ఒకరాజు. మీనాక్షి చౌదరీ ఈ సినిమాలో కథనాయికగా నటిస్తుంది. ఈ సినిమా అనంతరం నవీన్ మణిరత్నం సినిమాలో చేయబోతున్నట్లు తెలుస్తుంది. లవ్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి త్వరలోనే అన్ని వివరాలు వెల్లడించనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. మణిరత్నం విషయానికి వస్తే.. ప్రస్తుతం థగ్ లైఫ్ అనే సినిమను తెరకెక్కిస్తున్నాడు. కమల్ హాసన్, శింబు ప్రధాన పాత్రల్లో వస్తున్న ఈ చిత్రం ఈ సమ్మర్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.